


www.aksharamtelugudaily.com

# సుప్రభ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 8 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 323 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నీటిపారుదల శాఖలో భారీ ప్రక్షాళన

ఈఎన్‌సీ జనరల్ మురళీధర్‌రావు రాజీనామా చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశం




2లో..

# కొత్తగా డ్రోన్ పోర్ట్..

## హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ఎన్ఆర్ఎస్సీతో ఏవియేషన్ అకాడమీ ఒప్పందం

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్):**
ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ)తో తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం చేసుకుంది..బుధవారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎస్ఎన్ రెడ్డి, ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ ప్రకాష్ చౌహన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజుతో పాటు ఎన్ఆర్ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ మురళీ కృష్ణతో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.
ఈ ఒప్పందంలో భాగంగా డ్రోన్ పైలెటింగ్, డ్రోన్ డేటా మేనేజ్‌మెంట్, డేటా అనాలసిస్‌పై ట్రైనింగ్ నిర్వహిస్తారు. ఎన్ఆర్ఎస్సీ శాస్త్రవేత్తలకు, అకాడమీలో శిక్షణ పొందుతున్న డ్రోన్ పైలెట్లకు డేటా అనాలసిస్, డేటా ప్రాసెసింగ్, మ్యాపింగ్‌పై 15 రోజుల శిక్షణ కోర్సులు నిర్వహిస్తారు. అన్ని రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగిపోయిందని, పొలాల్లో ఎరువులు, పురుగు మందులను చల్లేందుకు రైతులు డ్రోన్లను వినియోగిస్తున్నారని, కొన్ని చోట్ల స్వయం సహాయక సంఘాలు డ్రోన్లను ఉపాధి మార్గంగా ఎంచుకున్నారని అధికారులు వివరించారు. ఉన్నత స్థాయి నుంచి తహసీల్దార్ల స్థాయి వరకు ప్రభుత్వ అధికారులకు కూడా డ్రోన్లపై అవగాహన కల్పించేందుకు శిక్షణను ఇవ్వాలని సీఎం సూచించారు.
దేశంలోనే వినూత్నంగా తెలంగాణ ఈ శిక్షణ కోర్సు నిర్వహిస్తోందని ఇస్రో చైర్మన్ సోమనాథ్ తెలిపారు. అవసరమైన సహాయ సహకారాలు అందించినందుకు

మిగతా 2లో..



## కాంగ్రెస్‌కు40 సీట్లైనా రావాలని
# కోరుకుంటున్నా

- పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చిన సవాల్‌ను స్వీకరించి లక్ష్యాన్ని సాధించాలి
- యువరాజు స్టార్టప్ కాదు.. స్టార్ట్ కూడా కాదు
- 'ఉత్తరం-దక్షిణం'తో దేశానికి నష్టం
- మా పన్నులు-మా డబ్బులు.. ఇదా వాదన?
- రిజర్వేషన్లను నెహ్రూ వ్యతిరేకించారు
- నాటి సీఎంలకు రాసిన లేఖే సాక్ష్యం
- దేశమంతటా పైప్‌లైన్‌తో వంటగ్యాస్
- సౌరశక్తి ద్వారా ఉచితంగా కరెంటు
- 'వికసిత భారత్'ను నిర్మిస్తాం
- రాజ్యసభలో ప్రధానమంత్రి మోదీ

• 2లో



# శివ బాలకృష్ణ ఆస్తుల లెక్క ఇదీ

## ఏసీబీ సంచలన ప్రకటన..





**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్):**
అవినీతి సొర చేప, తిమింగలం.. ఈ పదాలేవీ హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణకు సరిపోవంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే.. అతగాడి అక్రమాస్తుల చిట్టా చూస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే. అక్రమాస్తుల కేసులో శివ బాలకృష్ణను అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు తాజాగా అతన్ని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కేసుకు సంబంధించిన వివరాలను కోర్టులో సబ్మిట్ చేయగా.. శివ బాలకృష్ణకు 14 రోజుల రిమాండ్ పొడగిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. దాంతో శివ బాలకృష్ణను చంచల్ గూడ జైలుకు తరలించారు ఏసీబీ అధికారులు. అంతకు ముందు శివ బాలకృష్ణను ఉస్మానియా ఆస్పత్రికి తరలించి.. వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కోర్టులో హాజరుపరిచారు. ఇదిలాఉంటే.. హెచ్ఎండీయే మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ ఆస్తుల వివరాలపై ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సుధీంద్ర సంచలన ప్రకటన చేశారు. ఇప్పటి వరకు మొత్తం రూ. 250 కోట్ల అక్రమాస్తులు గుర్తించామన్నారు. అలాగే ఆయనకు సంబంధించి 214 ఎకరాల భూమిని, 29 ప్లాట్లను గుర్తించినట్లు వెల్లడించారు అధికారులు. శివ బాలకృష్ణకు తెలంగాణతో పాటు వైజాగ్ లోనూ ప్లాట్స్ ఉన్నాయని తెలిపారు. 19 ఓపెన్ ప్లాట్లు, 7 అపార్ట్మెంట్ ప్లాట్స్, 3 విల్లాలు ఉన్నాయని ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సుధీంద్ర తెలిపారు.

**మరికొందరు అరెస్టయ్యే అవకాశం..**

ఈ కేసులో మరో ముగ్గురిని అరెస్ట్ చేసే అవకాశం ఉందని సుధీంద్ర తెలిపారు. అధికారుల పాత్రపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నామన్నారు. హెచ్ఎండీయేలో కీలక ఫైల్స్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. లాకర్స్ లోను భారీగా బంగారం, పత్రాలు గుర్తించామని చెప్పారు. రియల్ ఎస్టేట్ కంపెనీలలో పెట్టుబడులపై వెరిఫై చేస్తున్నామని సుధీంద్ర తెలిపారు.

## నేటి నుంచి
# బడ్జెట్ సమావేశాలు

### 10న రాష్ట్ర బడ్జెట్?
### ప్రవేశపెట్టనున్న డిప్యూటీ సీఎం భట్టి..



**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్):**
రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలు గురువారం(8న) నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11.30 గంటలకు ఉభయ సభలనూ ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగించనున్నారు. అనంతరం ఉభయ సభలూ శుక్రవారానికి వాయిదా పడతాయి. ఆ రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని

మిగతా 2లో..

# గ్రూప్-1 ఉద్యోగాలకు వయోపరిమితి పెంపు

- రెండేండ్లు పెంచుతున్నట్టు రేవంత్ ప్రకటన
- త్వరలో 15 వేల పోలీసు నియామకాలు
- సింగరేణి జాబ్‌మేళాలో 441 మందికి ఉద్యోగ నియామకపత్రాల అందజేత




• 2లో

# సరిహద్దులో ఉగ్రవాదుల కవ్వింపులు.. కాల్పుల్లో ఒకరు మృతి



• 2లో

## మేడారం వెళ్లలేని భక్తులకు
# గుడ్ న్యూస్



**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్):**
మేడారం వెళ్లలేని భక్తులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మొక్కులతో పాటుగా ఆమ్మవార్లకు నిలువెత్తు బంగారం ఆన్ లైన్ ద్వారా చెల్లించే సేవలను మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాలు, పోస్టాఫీసులు, టీయాప్ ఫోలియో ద్వారా భక్తులు ఆన్ లైన్ సేవలను బుక్ చేసుకోవాలని సూచించారు. బంగారం (బెల్లం)కిలో రూ. 60 చొప్పున చెల్లించి మొక్కు సమర్పణ సేవ బుక్ చేసుకోవాలని తెలిపారు.
ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన ఆదివాసీ జాతరగా ప్రసిద్ధికెక్కిన మేడారం జాతర ఫిబ్రవరి 21వ తేదీ నుండి 24 వరకు నాలుగు రోజుల పాటు జరగనుంది. ఈ జాతరకు తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలిరానున్నారు. భక్తులును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.

## కానిస్టేబుల్ నియామకాలకు
# గ్రీన్ సిగ్నల్..

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్):**
కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన దాదాపు 15,516 వేల మంది అభ్యర్థులకు సుప్రీంకోర్టు నుంచి ఊరట లభించింది. టీఎస్ఎల్పీఆర్బీ సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌కు తీర్పు సానుకూలంగా వచ్చినట్లు సమాచారం. గతేడాది అక్టోబర్ 4న ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాలనే ఫైనల్ చేస్తూ రెండు రోజుల్లో టీఎస్ఎల్ఆర్బీ తుది ప్రకటన చేయనుంది. ప్రశ్నాపత్రంలో తప్పొప్పులపై హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవరిస్తూ నిపుణుల కమిటీ వేయాలన్న హైకోర్టు డివిజన్ బెంజ్ తీర్పును

మిగతా 2లో..




## ప్రాజెక్టులు అప్పగించలేదు

మరోసారి ప్రకటించిన మంత్రి ఉత్తమ్



• 2లో

### కాంగ్రెస్‌కు40 సీట్లైనా రావాలని

# కోరుకుంటున్నా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్):**

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెసకు 40 సీట్లు రావాలని కోరుకుంటున్నానని ప్రధాని నరేంద్రమోదీ ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష ఇండియా కూటమి సభ్యురాలైన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఇటీవల.. కాంగ్రెస్ 40 సీట్లనైనా గెలుచుకోగలదా? అని సవాల్ విసిరారు. మమత వ్యాఖ్యలను ప్రధాని మోదీ పరోక్షంగా ప్రస్తావిస్తూ.. '40 సీట్లను కూడా కాంగ్రెస్ దాటలేదని పశ్చిమ బెంగాల్ నుంచి ఆ పార్టీకి ఓ సవాల్ వచ్చింది. మీరు 40 సీట్లను గెలుచుకోవాలని నేను ప్రార్థిస్తున్నా' అని మోదీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ప్రధాని బుధవారం రాజ్యసభలో సమాధానం ఇచ్చారు. గంటన్నరపాటు సాగిన ఆయన ప్రసంగంలో ప్రతిపక్షాలపై ముఖ్యంగా కాంగ్రెసపై నిప్పులు చెరిగారు. దళితులు, బీసీలు, గిరిజనులకు ఆ పార్టీ వ్యతిరేకమని..అంబేద్కరే లేకుంటే ఆయా వర్గాలకు రిజర్వేషన్ లభించి ఉండేది కాదని చెప్పారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ ఆనాటి సీఎంలకు రాసిన ఒక లేఖను ఉదహరిస్తూ, అన్ని రకాల రిజర్వేషన్లకు ముఖ్యంగా ఉద్యోగాల్లో కోటాకు నెహ్రూ వ్యతిరేకమని ఈ లేఖ స్పష్టం చేస్తోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల వల్ల ప్రభుత్వ పనితీరు దెబ్బతింటోందని ఆ లేఖలో పేర్కొన్నారని చెప్పారు. ఓబీసీలకు కాంగ్రెస్ ఎన్నడూ పూర్తి రిజర్వేషన్ కల్పించలేదని, జనరల్ క్యాటగిరీలో పేదలకు ఆ పార్టీ ఎన్నడూ రిజర్వేషన్ ఇవ్వలేదని, భారతరత్నకు అంబేద్కర్‌ను అర్హుడిగా కాంగ్రెస్ భావించలేదని, తన కుటుంబానికి మాత్రం ఆ అత్యున్నత పురస్కారం ఇస్తూ వెళ్లిందని ప్రధాని విమర్శించారు. అటువంటి పార్టీ నేడు తమకు పాఠాలు చెబుతోందని ఎద్దేవా చేశారు. కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకరించటం లేదన్న కాంగ్రెస్ విమర్శల నేపథ్యంలో మోదీ ఈ విధంగా ఎదురుదాడి చేశారు. అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని బహిరంగంగా గొంతుపిసికి చంపిందని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన డజనుకుపైగా ప్రభుత్వాలను రాత్రికిరాత్రి ఆ పార్టీ రద్దు చేసిందని దుయ్యబట్టారు.

కాంగ్రెస్‌కు నా సానుభూతి..

కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీపై ప్రధాని పరోక్షంగా విమర్శలు గుప్పించారు. 'యువరాజును ఓ స్టార్టపగా మలచాలన్నది కాంగ్రెస్ ప్రయత్నం. కానీ, ఆయన అసలు స్టార్టే కారు. ఆయనను ఎత్తుకోలేము.. ఓ లక్ష్యం వైపు ప్రయోగించనూ లేము. కాంగ్రెస్ ఆలోచనాధారకు కాలం చెల్లింది. అందుకనే ఆ పార్టీ తన పనిని ఔట్‌సోర్స్ చేస్తోంది (ఇతరులకు అప్పగిస్తోంది). ఆ పార్టీ పతనం పట్ల మేమేమీ సంతోషంగా లేము. సానుభూతి తెలుపుతున్నాం. కాంగ్రెసకు తన విధానంపైన, తన నాయకుడి పైనే గ్యారెంటీ లేదు కానీ, మోదీ గ్యారెంటీలను ప్రశ్నిస్తోంది' అని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ, కర్ణాటకలో అధికారంలో ఉన్న ఆ పార్టీ ప్రభుత్వం.. ఉత్తరం, దక్షిణం అంటూ ప్రచారం చేయటం సరికాదని, ఇది దేశభవిష్యత్తుకు నష్టం చేస్తుందన్నారు. రాజకీయ ప్రయోజనాల కో2సం కొత్త కొత్త వాదనలను తీసుకొస్తూ దేశాన్ని విభజించేలా మాటలు మాట్లాడటం చూస్తుంటే తనకు తీవ్రమైన బాధ కలుగుతోందన్నారు. 'హమారా ట్యాక్స్-హమారా మనీ (మా పన్ను-మా డబ్బు)... ఒక రాష్ట్రమే ఈ విధంగా మాట్లాడమేమిటి? దేశానికి ఇంతకన్నా ఘోరమైనది ఏం ఉంటుంది? ఒక జాతీయ రాజకీయపార్టీ నుంచి ఈ విధమైన మాటలు వెలువడటం బాధాకరం. దేశమంటే ఓ భూభాగంకాదు. అది మనిషి శరీరం. ఏ అవయవం పని చేయకపోయినా ఇబ్బంది తలెత్తుతుంది. దేశంలో ఏ ఒక్క ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా వదిలేసినా.. దేశమే అభివృద్ధి కాకుండా ఉండిపోతుంది' అని మోదీ అన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ పదేళ్లపాలనలో దేశంలో విధానపరమైన పక్షవాతం నెలకొన్నదని, నాడు మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉన్నదని మోదీ చెప్పారు. కాంగ్రెస్ సుదీర్ఘపాలన కారణంగా దేశాన్ని కమ్ముకున్న సమస్యలను నిర్మూలించటానికే తన రెండు దఫాల పదవీకాలం సరిపోయిందని, ఇక మీదట వికసిత్ భారత్ మీద పూర్తి దృష్టి పెడతామని చెప్పారు. వరుసగా మూడోసారి అధికారంలోకి వస్తామన్న ధీమాను మోదీ పునరుద్ఘాటించారు. 'మా మూడోదఫా ప్రభుత్వం మరెంతో దూరంలో లేదు. కొందరు దీనిని మోదీ 3.0గా అభివర్ణిస్తున్నారు.' అని తెలిపారు. 'యావత్ దేశానికి పైప్‌లైన్ ద్వారా వంటగ్యాసను సరఫరా చేసే వ్యవస్థను నిర్మిస్తాం. సౌరశక్తి ద్వారా ఉచితంగా కరెంటును అందజేస్తాం. భారత్ మరిన్ని స్టార్టపలను చూస్తుంది. బల్లెట్ ట్రెయిన్లు వస్తాయి. సెమీకండక్టర్ రంగంలో భారత్ గొప్ప ప్రగతి సాధిస్తుంది' అని చెప్పారు.

# కొత్తగా డ్రోన్ పోర్ట్..

సీఎంను అభినందించారు. శాటిలైట్, రిమోట్ సెన్సింగ్, అంతరిక్ష వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్‌ఆర్‌ఎస్సీ డ్రోన్ టెక్నాలజీని మరింత సాంకేతికంగా వినియోగించుకునేందుకు ఈ శిక్షణలో భాగస్వామ్యం పంచుకుంటుందని అన్నారు. దేశంలో 12 సార్లు బెస్ట్ ఏవియేషన్ అవార్డును అందుకున్న తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సేవలను ఆయన ప్రశంసించారు..

ప్రస్తుతం ఎయిర్ పోర్ట్‌లోనే డ్రోన్ పైలెట్లకు శిక్షణనిస్తున్నామని, అక్కడున్న రద్దీ దృష్ట్యా హైదరాబాద్ పరిసరాల్లో ప్రత్యేకంగా డ్రోన్ పైలెట్ల శిక్షణకు స్థలం కేటాయించాలని ఏవియేషన్ అకాడమీ అధికారులు సీఎంకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ముఖ్యమంత్రి డ్రోన్ పోర్టు ఏర్పాటుకు ఎంత స్థలం అవసరం.. ఏమేం నిర్మాణాలు చేపడుతారని ఆరా తీశారు. పైలెట్ల శిక్షణతో పాటు డ్రోన్ల తయారీ కంపెనీలు తమ ట్రయల్స్ నిర్వహించుకునేందుకు డ్రోన్ పోర్టు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. డ్రోన్ పోర్టుకు అవసరమైన 20 ఎకరాల స్థలాన్ని ఫార్మా సిటీ వైపున ఉన్న స్థలాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. ఏవియేషన్ నిబంధనల ప్రకారం అభ్యంతరం లేని జోన్లో ఈ స్థలం కేటాయించాలని సూచించారు.

వరంగల్ ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. పాడైన పాత రన్-వేలను కొత్తగా నిర్మించటంతో పాటు అక్కడి నుంచి కమర్షియల్ ఆపరేషన్స్ నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని సూచించారు. అడ్డంకులేమైనా ఉంటే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం, భద్రాచలం పరిసర ప్రాంతంలోనూ ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అనువుగా ఉంటుందని, అక్కడున్నఅవకాశాలను పరిశీలించి ఎయిర్ పోర్టు అథారిటీతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు.

## నీటిపారుదల శాఖలో భారీ ప్రక్షాళన

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్):**

తెలంగాణ ప్రభుత్వం నీటిపారుదల శాఖలో భారీ ప్రక్షాళన చేపట్టింది. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఇంజినీర్లపై చర్యలు చేపట్టింది. ఈఎన్‌సీ జనరల్ మురళీధర్‌రావు రాజీనామా చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.ఆయన పదవీకాలం ముగిసినా ఈఎన్‌సీగా కొనసాగుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి లోపాలు లేవంటూ గతేడాది నవంబర్ లో వ్యాఖ్యానించారు. అలాగే రామగుండం ఈఎన్‌సీ వెంకటేశ్వర్లును తొలగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.

# నేటి నుంచి బడ్జెట్ సమావేశాలు


ప్రవేశపెట్టి, చర్చ చేపడతారు. అదే రోజు (9న) ప్రభుత్వం ధన్యవాదాల తీర్మానానికి సమాధానమిస్తుంది. కాగా.. 10వ తేదీన (శనివారం) ప్రభుత్వం శాసనసభలో ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నట్టు సమాచారం. డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్తు శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. శాసన మండలిలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టవచ్చని తెలిసింది. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా శాసనసభా వ్యవహారాల మంత్రిగా వేముల ప్రశాంత్‌రెడ్డి మండలిలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టేవారు. దుద్దిళ్ల ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తారని సమాచారం. 11న ఆదివారం శాసన సభకు సెలవు ప్రకటించి, బడ్జెట్‌పై సభ్యులకు అధ్యయనం చేసే అవకాశమిస్తారని తెలిసింది. తిరిగి 12న అసెంబ్లీ ప్రారంభమయ్యాక బడ్జెట్‌పై చర్చ చేపట్టనున్నట్టు తెలుస్తోంది. ఈ చర్చ ఎన్ని రోజులపాటు జరిగేదీ శాసన సభా వ్యవహారాల కమిటీ(బీఏసీ) సమావేశంలో నిర్ణయించనున్నారు. ప్రభుత్వ వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం ఈ సమావేశాలు 17వ తేదీ వరకూ కొనసాగుతాయని తెలిసింది. ప్రభుత్వం ఈ సెషన్స్‌లోనే సాగునీటి పారుదల శాఖపై శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టనుంది. దీనిపై ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్‌రెడ్డి, సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడే అవకాశముంది. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించడంపై చర్చ జరిగే అవకాశముంది. ఇది కాకుండా... కుల గణనపైనా ప్రభుత్వం ఈ సమావేశాల్లోనే బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది.

స్పీకర్, చైర్మన్ సమీక్ష

అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై శాసన సభ మీటింగ్ హాల్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమీక్ష నిర్వహించారు. ఎలాంటి లోటుపాట్లూ లేకుండా సమావేశాలను నిర్వహించాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సభ్యుల ప్రశ్నలకు సాధ్యమైనంత త్వరగా సమాధానాలు ఇవ్వాలని సూచించారు. సమావేశాల సమయంలో సంబంధిత అధికారులు తప్పకుండా అందుబాటులో ఉండాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలోకి మండలి షిఫ్టింగ్ త్వరగా జరిగేలా చూడాలన్నారు. సమావేశాల సమయంలో ధర్నాలు, ర్యాలీలకు అనుమతులపై ఆచితూచి వ్యవహరించాలని సూచించారు. ఇక.. సమావేశాలు జరుగుతున్న సందర్భంలో మంత్రులు అందుబాటులో ఉండేలా చూడాలని, అసెంబ్లీ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలని డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. మండలి, శాసన సభకు ఎన్నికైన నూతన సభ్యులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం పెట్టాలని అభిప్రాయపడ్డారు. కాగా.. సమావేశాల సమయంలో అన్ని విభాగాలనూ సమన్వయం చేసేందుకు, త్వరితగతిన సభ్యులకు సమాధానాలను అందించేందుకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాల్సిందిగా సీఎస్‌ను మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశించారు. మంత్రులకు సబ్జెక్టులవారీగా బాధ్యతలు ఇస్తున్నామని.. సభ్యుల ప్రశ్నలకు వీలైనంత త్వరగా సమాధానాలు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎసకు సూచించారు. మండలిని అసెంబ్లీ ప్రాంగణంలోకి త్వరితగతిన షిఫ్ట్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొత్త సభ్యుల కోసం రెండు రోజుల ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

## ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలకు ప్రచారం

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 7/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండలంలోని ఆయా ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు6వతరగతిలో చదవడానికి పట్టణంలోని ఆదర్శ పాఠశా లలో ప్రవేశాలు పొందాలని కోరుతూ బుధ వారం ఆయా పాఠశాలల్లో పర్యటించి వి ద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ప్రిన్సి పల్ సాయిబాబా తెలిపారు. ఈ సందర్భం గా ఆయన విలేకరులకు విడుదల చేసిన ఒక ప్రకటనలో మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రాథమిక పాఠశాలలకు వెళ్లి ఆరో తరగతిలో చేరేందుకు ప్రవేశ పరీక్షకు దర ఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు అవగా హన కల్పించినట్లు తెలిపారు ఎల్లారెడ్డి, లిం గారెడ్డిపేట్, దేవునిపల్లి, మల్కాపూర్ అల్మా జిపూర్, సబదల్పూర్, మల్లయ్య పల్లి, బ్రా హ్మణపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శిం చి విద్యార్థులకు అవగాహన కల్పించామ న్నారు. ఆరో తరగతిలో మోడల్ స్కూల్లో చేరాలనుకునే విద్యార్థులు మీసేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకు ఈనెల 22 చివరి తేదీ అన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7న ఉదయం 10 గంటల నుంచి 12 గంట ల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఆదర్శ పాఠశాల ఎ ల్లారెడ్డి లో నిర్వహిస్తామని ఆయన తెలిపా రు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశి శంకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## మల్లు అఖిలాండ దాసు, అనంత రాములు, వారికి నివాళు లర్పించిన టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిడాక్టర్ లోకేష్ యాదవ్



**ఖమ్మం/వైరా ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా, వైరా నియోజకవర్గం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తండ్రి ఆయుర్వేద వైద్యులు మల్లు అఖిలాండము, సోదరులు మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ కేంద్ర మంత్రి మల్లు అనంత రాములు వర్ధంతుల సందర్భంగా వారి సమాధులు వద్ద ఘనంగా నివాళులు అర్పించిన ఉపముఖ్యమంత్రి దంపతులు,మల్లు భట్టి విక్రమార్క ,నందిని, వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, వారి తో కలిసి కార్యక్రమంలో పాల్గొని టి పి సి సి రాష్ట్ర అధికార ప్రతినిధి,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ %డ% స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ లోకేష్ యాదవ్ నివాళులర్పించారు.

## తండ్రి, సోదరుడికి భట్టి నివాళి..

## స్నానాల లక్ష్మి పురంలోని వ్యవసాయ క్షేత్రంలోమధిర నియోజకవర్గ అభివృద్ధికార్యాక్రమాలపై సమీక్ష...



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 7 ( అక్షరంన్యూస్)**

ప్రముఖ ఆయుర్వేద వైద్యులు స్వర్గీయ మల్లు అఖిలాండ దాసు, పిసిసి మాజీ అధ్యక్షులు, కేంద్ర మాజీ మంత్రి మల్లు అనంతరాములు ల వర్ధంతి సందర్భంగా బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దంపతులు ఘనంగా నివాళీలు అర్పించారు. ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలోని వ్యవసాయ క్షేత్రం వద్ద భట్టి విక్రమార్క తండ్రి అఖిలాండ దాసు, సోదరుడు మల్లు ఆనంతరాములు ల సమాధులను సందర్శించి పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళీలు అర్పించారు. స్థానిక కాంగ్రెస్ శ్రేణులు,స్థానికి ప్రజా ప్రతినిధులు మల్లు ఆనంతరాములు అమర్ హై అంటూ నినదించారు. తదుపరి లక్ష్మీపురం నుంచి మండల కేంద్రమైన వైర వరకు ఉన్న మట్టి రోడ్డును పరిశీలించారు. అక్కడనే మధిర నియోజకవర్గ అభివృద్ధి పనుల ప్రగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించి జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. దీనికి ముందు స్థానిక శివాలయంలో భట్టి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. వీరికి పూర్ణకుంభంతో ఆలయ పండితులు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల వద్ద ప్రత్యేక అర్చనలు జరిపి వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో వైర ఎమ్మెల్యే రామదాసు నాయక్, ఖమ్మం డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గప్రసాద్, వైర కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## గ్రూప్-1 ఉద్యోగాలకు వయోపరిమితి పెంపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్):**

త్వరలోనే గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేస్తామని, ఈ ఉద్యోగాలకు రెండేండ్ల వయోపరిమితి ఇవ్వనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం సచివాలయంలోని అంబేద్కర్ మెమోరియల్ సెంటర్ వద్ద ఏర్పా టు చేసిన సింగరేణి జాబ్‌మేళాలో 441 మందికి సీఎం కారుణ్య నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ పోస్టులను త్వరలోనే భర్తీచేస్తామని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీచేస్తామని, నిరుద్యోగులు సన్నద్ధం కావాలని పేర్కొన్నారు. పోలీస్ రిక్రూట్‌మెంట్‌బోర్డు ద్వారా 15రోజుల్లో 15వేల పోలీ సులు నియామకాలు చేపడతామని పేర్కొన్నారు.

సింగరేణిని కంటికిరెప్పలా కాపాడుకుంటాం

రాష్ట్రానికి తలమానికమైన సింగరేణి సంస్థను కం టికిరెప్పలా కాపాడుకుంటామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ముందుంటుందని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభు త్వం కార్మికుల పట్ల మానవీయంగా వ్యవహరిస్తుందని, కార్మిక హకులు కాపాడుతూ ప్రజా పాలనను అందిస్తామని తెలిపారు. పారదర్శకంగా నియామకాలు చేస్తామని చెప్పామని, దీంట్లో భాగంగానే అంబేదర్ సాక్షిగా 441 మందికి ఉద్యోగ నియామక పత్రా లు అందించినట్టు చెప్పారు. బొగ్గు బావులు సింగరేణికే చెందేలా కేంద్రంతో మాట్లాడుతున్నామని తెలిపారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి సింగరేణి సంస్థను ప్రభుత్వం కాపాడుతుందని స్పష్టంచేశారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, వినోద్, వివేక్, ప్రేమ్‌సాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దులో ఉగ్రవాదుల కవ్వింపులు..

# కాల్పుల్లో ఒకరు మృతి

**కశ్మీర్, ఫిబ్రవరి 7 :**

సరిహద్దులో ఉగ్రవాదులు మళ్లీ పేట్రేగిపోయారు. జమ్మూ కాశ్మీం రాజధాని శ్రీనగర్‌లో బుధవారం ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో వలస కార్మికుడు మృతి చెందగా, మరికొందరు గాయపడ్డారు. బాధితుడు అమృతపాల్ సింగ్ పంజాబ్‌లోని అమృత్‌సర్ నివాసి. క్షతగాత్రుల వివరాలు ఇంకా తెలియరాలేదు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు.శ్రీనగర్‌లోని షహీద్ గంజ్‌లో ఈ ఘటన జరిగినట్లు సరిహద్దు భద్రతా దళ సిబ్బంది వెల్లడించారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులను గుర్తించడానికి గాలిస్తున్నట్లు పోలీసులు వివరించారు. 2023 అక్టోబర్‌లో పుల్వామాలో ఉత్తరప్రదేశ్‌కి చెందిన కార్మికుడిని ఉగ్రవాదులు కాల్చి చంపారు.

## ప్రాజెక్టులు అప్పగించలేదు

**కోదాడ, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్):**

కృష్ణా ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించలేదని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. బుధవారం కోదాడ పట్టణంలో వంద పడకల దవాఖానకు శంకుస్థాపన చేసిన ఆయన అనంతరం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహాతో కలిసి మీడియాతో మాట్లాడారు.బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు కృష్ణా జలాల పంపిణీపై తమ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. కృష్ణా జలాల పంపిణీలో తెలంగాణ కంటే ఆంధ్రాకే ఎక్కువ మేలు జరిగిందని తెలిపారు. కేసీఆర్, ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డికి మధ్య ఉన్న సాన్నిహిత్యంతో కృష్ణా జలాలు ఏపీకి ఎక్కువ వాటా వెళ్తుందని ఆరోపించారు. కృష్ణా జలాల దోపిడీని కేసీఆర్ అరికట్టలేక పోయారని విమర్శించారు. కేసీఆర్ మేడిగడ్డపైనా మాట్లాడాలని డిమాండ్ చేశారు.

# కానిస్టేబుల్ నియామకలకు గ్రీన్ సిగ్నల్..

సవాల్ చేస్తూ బోర్డు అధికారులు ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

ఈ నేపథ్యంలో బోర్డుకు అనుకూలంగా తీర్పు వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో పోలీసు, జైళ్లు, అగ్నిమాపక, ట్రాన్స్ పోర్టు, ఎక్సైజ్ శాఖల అధికారులకు టీఎస్‌ఎల్‌పీఆర్బీ గతేడాది అక్టోబర్ 4న ఇచ్చిన తుది ఫలితాలు ఫైనల్ అంటు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆయా విభాగాల నియామక పత్రాలు తయారు చేసుకోవాలంటూ రాష్ట్ర హోంశాఖకు రహస్యంగా ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. ఉన్నతాధికారులకు సెలక్ట్ అయిన అభ్యర్థల వివరాల జాబిత, ఇతర లేఖలు వెళ్లాయి. డ్రైవర్ మెకానిక్ పోస్టులకూ లైన్ క్లియర్ అయినట్లు విశ్వసనీనయ సమాచారం. ఈక్రమంలో సుప్రీం వాదనల సందర్భంగా నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి తుది ఫలితాలు విడుదలయ్యే వరకు అన్నింటినీ పద్ధతి ప్రకారం నిర్వహించామని, సాంకేతికంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకున్నామని బోర్డు తరపు న్యాయవాది వివరించారు. దీంతో అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన సుప్రీంకోర్టుకూడా బోర్డు వాదనలకు ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ హైకోర్టు వేసిన నిపుణుల కమిటీ గడువు కూడా దగ్గరపడుతుండటంతో ఈ కమిటీ కూడా బోర్డు వాదనకే కట్టుబడి ఉందని తెలిసింది.

ఈనెల 12 నుంచి నియామక పత్రాలు.!

ఈనెల 12వ తేదీ నుంచి ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. 12 నుంచే నియామక పత్రాలు ఇచ్చేలా ప్రింటింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని సీఎంవో, హోంశాఖ నుంచి ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. ఈనెల 12న ఎంపికైన అభ్యర్థలకు నియామక పత్రాలను అందించనున్నారని సమాచారం. కాగా ఈనెల 17వేల పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది 2022 ఏప్రిల్లో గత ప్రభుత్వం. వీటిలో 587 ఎస్సై , తత్సాన ఉద్యోగాలు, 16,604 కానిస్టేబుల్ తత్సమాన ఉద్యోగాలు ఉన్నాయి.

ఇది జరిగింది:

గత ప్రభుత్వం 2022 ఏప్రిల్‌లో మొత్తం 17,516 పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది. వీటిల్లో 587 ఎస్ఐ, 16,604 కానిస్టేబుల్ తత్సమాన ఉద్యోగాలు ఉన్నాయి. 2022 ఏప్రిల్ నుంచి 587 ఎస్సై ఉద్యోగాలకు టీఎస్‌ఎల్‌పీఆర్బీ బోర్డు వివిధ దశల్లోపరీక్షలు నిర్వహించి, గత ఏడాది ఆగస్టులోనే తుది ఫలితాలను వెల్లడించింది. దీంతో ఎస్సై ఉద్యోగాలకు ఎంపికైన 587 మంది అభ్యర్థులు రాష్ట్ర పోలీసు అకాడమీలో శిక్షణ పొందుతున్నారు. అభ్యర్థుల నియామక ప్రక్రియ 2022 ఏప్రిల్ నుంచి ప్రారంభమైంది. తుది పరీక్షలో వచ్చిన ట్రాన్స్‌లేషన్ ప్రశ్నల వరకు చాలా సందర్భాల్లో అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. అయినా, టీఎస్‌ఎల్‌పీఆ ర్బీ ఎప్పటికప్పుడు హైకోర్టు సూచనలు పాటిస్తూ రిక్రూట్‌మెంట్ ప్రక్రియను కొనసాగించింది.

# ఫిబ్రవరిలో 16న అఖిల భారత కార్మికుల సమ్మె, భారత్ బంద్



**సూర్యాపేట/నేరేడుచర్ల/ఫిబ్రవరి 07 (అక్షరం న్యూస్):-**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యవసాయ కూలీ వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 16న అఖిల భారత స్థాయి కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంద్ పాటించాలని నేరేడుచర్ల సిఐటియు మండల కార్యదర్శి నీల రామ్మూర్తి పిలుపునిచ్చారు ఈరోజు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు నెలకు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వం ఆషాలకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన కోరారు 45వ ఎల్ఐసి సిఫారసుల ప్రకారం ఆషాలను కార్మికులుగా గుర్తించాలని ఆయన కోరారు ఈనెల 16న జరుగు దేశ వ్యాప్త గ్రామీణ బందులో ఆశాలు అధిక సంఖ్యలో పాల్గొని ఆ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు అనంతరం వైద్య అధికారికి ఆశలతో కలిసి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగినది ఆశా వర్కర్లు తులసి సీతమ్మ మంజుల లక్ష్మి ఏ సీత రజిత పావని యశోద లలిత కవిత ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో శ్రీమాత రామా బాయ్ జయంతి




**సూర్యాపేట/ నేరేడుచర్ల/ఫిబ్రవరి 07 (అక్షరం న్యూస్):-**
నేరేడుచర్ల పట్టణంలో ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో శ్రీ మాత రామా బాయ్ జయంతి సందర్భంగా మంగళ వారం నివాళులు అర్పించడం జరిగింది.అమ్మలు గన్న అమ్మ కోట్లాది గుడిసెల్లోదీపం వెలగడానికి తన రెక్కల కష్టపుసమురైబాబాసాహెబ్ అంబేద్కర్ చదివించినమన తల్లులుమూల పుట్టమ్మ మాతరామా బాయ్ అమ్మ నీ త్యాగం మరువలేనిది మీ సహనం వెలకట్టలేనిది తల్లి నీ పుట్టినరోజు మాకు అత్యంతవిలువైనది తల్లి మీకు మనస్ఫూర్తిగా జయంతి శుభాకాంక్షలు మీరు ఎక్కడున్నా మ క్షేమాన్న కోరుకునే శాంతి మాత. ఈ కార్యక్రమంలో మండల ఆధ్వర్యంలోజరుపుతూ నారు ఈ కార్యక్రమంలోపాల్గొన్నవ ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు య డ వల్లి అరుణ్ మాదిగ ఆధ్వర్యంలో ఎం ఆర్ పి ఎస్ టౌన్ ప్రధాన కార్యదర్శి ఇంజమూరి వెంకన్న మాదిగ మందకాంతయ్య మాదిగ మచ్చ రవి దార వెంకటేష్ చిత్రం లక్ష్మణ్ అమరారపు కార్తీక్ ఇంజమూరి బ్రహ్మం ఇంజమూరి రాబర్ట్ వీరబాబు గురువయ్య వీళ్ళందరూ పాల్గొన్నారు

## జోరుగా అక్రమ ఇసుక దందా

పట్టించుకోని సంబంధిత అధికారులు
అక్రమ ఇసుక దందాను ఆరికట్టాలి









**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్)**
గంగారం మండలం లోని కోమట్లగూడెం గ్రామంలో అక్రమ ఇసుక వ్యాపారం దందా జోరుగా కోనసాగుతుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు దీన్ని పర్యవెక్షించవలసిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంతో అక్రమ ఇసుక వ్యాపారులకు కాసుల వర్షం కురిపింస్తుందని గ్రామంలో ని జనగాం పాపయ్య కుంట నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా నిరంతరం రాత్రి పగలు ట్రాక్టర్లు తో ట్రాక్టర్ల్ యాజమానులు డ్రైవర్లు ఇసుక వ్యాపారం జోరుగా కొనసాగిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు కోమట్లగూడెం గ్రామంలోని వారంరోజుల క్రితం జనగాం పాపయ్య కుంట దగ్గర ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని కాసుల వర్షం కురిపిచ్చుకోని వదిలివేశారు వెంటనే సంబంధిత అధికారులు అక్రమ ఇసుక దందా ఆపివేయాలని (పజలు డిమాండ్ చేశారు

## ముందడుగు క్యాలెండర్ ఆవిష్కరించిన పరకాల మున్సిపాలిటీ కమీషనర్

**హనుమకొండ, పరకాల, ఫిబ్రవరి 07, అక్షరం న్యూస్.**
ముందడుగు ఫౌండేషన్ 2024 సంవత్సర నూతన క్యాలెండర్ ను పరకాల మున్సిపాలిటీ కమీషనర్ టి. శేషాంజన్ స్వామి తన కార్యాలయ ఛాంబర్ లో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ వరంగల్ రీజనల్ అధ్యక్షుడు సూర.రాజేందర్ ముందడుగు ఫౌండేషన్ సభ్యులచే క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ యూత్ ఫర్ యాంటీ కరప్షన్ మరియు ముందడుగు ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం అని అన్నారు. ప్రభుత్వ వ్యవస్థ లో వివిధ శాఖల పనితీరుపై , లోపాలపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు రాబడుతూ వ్యవస్థ పై చేస్తున్నారని ఇంకా ముందు ముందు అనేక సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేయాలని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ వరంగల్ రీజనల్ అధ్యక్షుడు సూర. రాజేందర్ , ముందడుగు ఫౌండేషన్ సభ్యులు ఏతరాజు, సాయిరాం , కానుగుల. రవిప్రసాద్ , చేపురి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ మేధావిని తీర్చిదిద్దిన ధీశాలి,త్యాగశీలి మాత రమాబాయి అంబేద్కర్


**రమాబాయి అంబేద్కర్ చేసిన త్యాగం వెలకట్టలేనిది.**
**-ఎంఆర్ పీఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మన్ మాదిగా**
**-ఘనంగా 127వ రమాబాయి అంబేద్కర్ జయంతి**



**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట్ /అక్షరం న్యూస్ /ఫిబ్రవరి :7**
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జీవిత సహచరిగా, ఆయన జీవితంలో, భారత రాజ్యాంగ నిర్మాణంలో, చేసిన ప్రతి పోరాట, హక్కుల ఉద్యమ ఘట్టాల్లో ఆమాతృమూర్తి రమాబాయి అంబేద్కర్ చేసిన త్యాగం వెలకట్టలేనిదని ఎంఆర్ పీఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మన్ మాదిగ అన్నారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లోని చాకలి ఐలమ్మ విగ్రహం ఎదుట రమాబాయి అంబేద్కర్ 127వ జయంతి సందర్భంగా బుధవారం ఆమే చిత్ర పటానికి ఎంఆర్ పీఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మన్ మాదిగ, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి లు కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఎంఆర్ పీఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మన్ మాదిగ మాట్లాడుతూ తన భర్త చదువుకు పిడకలమ్మి పస్తులుండి పైస పైసా కూడబెట్టి పంపడం ఒక భాగమైతే, తన కుమారులు కండ్ల ముంగట చనిపోతున్న ఆకడుపుకోతను, పుట్టెడు దుఃఖాన్ని కడుపున దిగమింగుకుని అన్ని తానై ముందుకు నడిపిన ధీశాలి అని ఆయన కొనియాడారు, నేను చీకట్లో బతుకుతున్న రేపటి తరాలకు వెలుతురు రావాలంటే నువ్వు బాగా చదవాలి అంటూ మానసిక, కుటుంబ, ఆర్థిక, సమాజ ఇబ్బందులు తన ధరికి చెరనీయకుండ బాబాసాహెబ్ ను నడిపించిన ఆదర్శమూర్తి అని ఆయన అన్నారు, తాను అనారోగ్యానికి గురై మరణించే పరిస్థితులు ఉన్నా కూడా ఆవిషయం తన భర్తకు తెలిస్తే కృంగిపోయి ఆశయ సాధన పోరాటానికి భంగం వాటిల్లుతుందని తెల్పకుండ మరణించేంత వరకు మన వర్గాల కోసమే తపించిన త్యాగశీలి తల్లి రమాబాయ్ అంబేద్కర్ అని అన్నారు, తల్లి శ్రమ, చేసిన కష్టం, నేటి తరం కోసం పడ్డ తపన, అంబేద్కర్ ను నడిపిన విధానం, భర్త తోడుగా లేకున్నా అన్ని తానై కుటుంబాన్ని నడిపిన తీరు, ఈసమాజ అభ్యున్నతి కోసం అందించిన కృషి అంతా చారిత్రాత్మకమైనది.. నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమైనదన్నారు. రమాభాయి, అంబేద్కర్ గార్లు కలలు కన్న సమాజం కోసం, సమానతలు లేని సమాజ నిర్మాణం కోసం మహాజన నేత మాన్యశ్రీ లిమందకృష్ణ మాదిగలి గారి నాయకత్వంలో శ్రమిస్తామని, వారి ఆశయాల్ని, స్వప్నాల్ని సాకారం చేసేలా అన్ని వర్గాలను ఏకం చేసి ఐక్యంగా ఉద్యమిస్తామన్నారు,ఈ కార్యక్రమంలో నాయకులు గద్దరాశి భగవంతం, చకినాల నారాయణ , దేవరాజు, పర్షరాములు, బాల్ రాజు , జావేద్, తదితరులు పాల్గొని నివాళులర్పించారు,

## నర్సంపేట వైద్య కళాశాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం

**స్థానిక జిల్లా కలెక్టర్ కు ప్రభుత్వ ఆదేశాలు.**
**హర్షం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**వరంగల్ జిల్ల / నర్సంపేట డివిజన్ / ఫీబ్రవరి 8 అక్షరం న్యూస్/**
గత ప్రభుత్వం 8 మెడికల్ కాలేజీలకు మంజూరు ఇవ్వగా అందులో 5 కాలేజీల ఏర్పాటుకు ఆమోదం రావడం శుభసూచికం. ఇప్పటికే ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నిర్మాణమై ఉండడం వల్లే మెడికల్ కాలేజికి అనుమతులు రావడం జరిగింది. ప్రత్యేక అధికారైన డా. విమలా థామస్ కమిటీ స్వయంగా పర్యవేక్షించి అనుకూలంగా నివేదిక ఇవ్వడం పట్ల ఎంతో కృషి ఉంది.. కేసీఆర్, హరీశ్ రావుచొరవ మరువలేనిది.జిల్లా ఆసుపత్రిని నర్సంపేటకు తీసుకురావడమే ఒక కీలకమైన మలుపు. ఎమ్మెల్యే కాకముందు నుండే ముందుస్తూ చూపుతో ఆసుపత్రి నిర్మాణం కోసం స్థలాన్ని గుర్తించడం, నర్సంపేటలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నిర్మాణం చేయడం వల్లే మెడికల్ కాలేజి ఏర్పాటుకు అవకాశం దక్కడం అభినందనీయం,అని మాజీ శాసనసభ్యులు పెద్ద సుదర్శన్ రెడ్డి అన్నారు దీన్ని ఆధారంగా చేసుకొని డా. విమలా థామస్ కమిటీ వారు నేడు క్లియరెన్స్ ఇవ్వడం హర్షించదగ్గ విషయం.లి ఈ విద్యా సంవత్సరం నుండే తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడి.గత ప్రభుత్వం మెడికల్ కాలేజీల శాశ్వత భవనాల నిర్మాణం, ఇతర వసతుల కోసం రూ.183 కోట్ల నిధులను మంజూరు ఇచ్చింది.లి వెంటనే వాటిని టెండర్లకు పిలిపించి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి.లిఇటీవల తెలంగాణ ప్రభుత్వం 100 సీట్ల ఎంబీబీఎస్ అడ్మిషన్లకు అనుమతిని ఇవ్వగా నేడు 50 సీట్లకు మాత్రమే అనుమతిని ఇవ్వడం సరియైంది కాదు.దీనివల్ల భవిష్యత్తులో పి.జి. తరగతులు రావడానికి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి.కాబట్టి తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పై విషయాలను పరిశీలించి వెంటనే వాటిని అమలుచేయాలని డిమాండ్ చేశారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన అనంద్ కుమార్ కు టికెట్ కేటాయించాలి

పరకాల నియోజకవర్గ పాస్టర్స్ డిమాండ్..





**హనుమకొండ, పరకాల, ఫిబ్రవరి 07, అక్షరం న్యూస్.**
క్రైస్తవ సమాజానికి న్యాయం జరగాలంటే పార్లమెంట్లో గొంతు విప్పే నాయకుడు ఆనంద్ కుమార్ మాత్రమే అని పాస్టర్స్ అన్నారు. వారికీ కాంగ్రెస్ టికెట్ కేటాహిస్తే భారీ మెజారిటీ తో గెలిపిచ్చుకుంటాంఅని అన్నారు. పరకాల పట్టణ బీసీ కాలనీలో బెతిస్థ ప్రధానమందిరములో పరకాల నియోజకవర్గంలోని పరకాల మండల అధ్యక్షులు ఆర్. మోజెస్ పాస్టర్ ఆధ్వర్యంలో ఫెలో షిప్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సెయింట్ పాల్ స్కూల్ అధినేత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ వరంగల్ పార్లమెంట్ ఆస్పరెంట్ ఎంపీ ఆనంద్ కుమార్ ను ముఖ్య అతిధిగా పాస్టర్స్ ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను అరికట్టాలి అంటే పార్లమెంట్ లో మన గోంతు వినిపించాలని, మన వ్యవస్థ రాజకీయంతో ముడిపడి ఉంది రాజకీయాలు మనకు ఎందుకులె అని సాకు నుంచి విముక్తి పోందుతాం అని అన్నారు. రాజకీయంగా క్రైస్తవులు ఎదిగినప్పుడే మన గొంతు పార్లమెంట్లో వినిపించి క్రైస్తవులను కాపాడుకోగలం, సువార్తను ప్రకటించగలం, ఇప్పుడు జరుగుతున్న పరిస్థితులను క్రైస్తవుడిగా ఆలోచించండి క్రైస్తవుల గురించి జరుగుతున్న దాడుల గురించి సువార్తను అడ్డుకుంటున్న మతోన్మాదుల గురించి మాట్లాడానికి మన హక్కులు మనకు దక్కాలంటే పార్లమెంట్ ఒక క్రైస్తవ సమాజానికి అవకాశం ఇవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్టిన్ లూథర్, గడ్డం ప్రతాప్, పోలేపక ఇమ్మానియేల్, లాజరస్, పరకాల మండల సెక్రటరీ బొచ్చు సల్మన్, సంగెం మండలం సెక్రటరీ చంద్ర శేఖర్, నడికూడ మండల ప్రెసిడెంట్ జయరాజు, అనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అల్మాస్ పూర్ గ్రామపంచాయతీలలో పారిశుద్ధ కార్మికులతో స్పెషల్ డ్రైవ్

**-స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్న ఎంపీపీ పిల్లి రేణుక కిషన్, స్పెషల్ ఆఫీసర్ తాహసిల్దార్ రామచందర్,**
**-విద్యార్థులకు రాగి లడ్డుల పంపిణీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట /అక్షరం న్యూస్ / ఫిబ్రవరి 07 :**
ఎల్లారెడ్డిపేట మండలం గుంటపెల్లి చెరువు తండా, అల్మాస్పూర్గ్రామపంచాయతీలలో పారిశుద్ధ కార్మికులతో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం ఎంపీపీ పిల్లి రేణుక కిషన్, స్పెషల్ ఆఫీసర్ తాహసిల్దార్ రామచందర్ లాంచనంగా ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, అంగన్వాడీ కార్యకర్తలు , ఆశావర్కర్లతో గ్రామం మొత్తం స్పెషల్ ఆఫీసర్ తహశీల్దార్ రాంచందర్, ఎం పి పి పిల్లి రేణుక కిషన్ కలియ తిరిగి గ్రామ అవసరాలను గుర్తిస్తున్నట్లు ఆయన తెలిపారు,అల్మాస్ పూర్ గ్రామంలో ఎంపిపి నిధులతో ఏర్పాటు చేసిన రెండు హైమాస్ లైట్లను పిల్లి రేణుక కిషన్ , స్పెషల్ ఆఫీసర్ తాహసిల్దార్ రామచందర్ ప్రారంభించారు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు, అక్కడ పోషక అభియాన్ పథకంలో భాగంగా విద్యార్థులకు బాలింతలకు గర్భిణీలకు వారానికి ఒకసారి ప్రయోగాత్మాకంగా చేపట్టిన రాగి లడ్డాలను వారు పంపిణీ చేశారు, సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ రామచందర్ మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో మన గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని రాబోయే వేసవి కాలంలో ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి ఇబ్బందులకు గురికాకుండా పగడ్బందీ కార్యచరణ అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ఈ నెల 15 వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు,

## బొగ్గు రంగ సంస్థలను నాశనం చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వంపై ఫిబ్రవరి 16 సమ్మెతో తిరగబడాలి

**ఏప్రిల్ లో జరుగు పార్లమెంటు ఎన్నికలలో కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానలు అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలి.**
**కామ్రేడ్ పాలడుగు భాస్కర్ సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 7/అక్షరం న్యూస్:**
బుధవారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రామగుండం2 ఏరియా బ్రాంచ్ ముఖ్య కార్యకర్తల ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులకు, ముఖ్య అతిథిగా హాజరైన కామ్రేడ్ పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సహజ సంపద అయిన బొగ్గు బ్లాక్ లను కార్పొరేట్ గుర్తుపెట్టుదారులకు అమ్మాలని నిర్ణయించిందని, అందులో భాగంగానే సింగరేణిలోని నాలుగు బొగ్గు బ్లాక్ లను ఈ వేలం ద్వారా పెట్టుబడు దారులకు అమ్మడం కోసం ప్రయత్నాలు చేస్తుందని, తెలంగాణ రాష్ట్రనికి కొంగు బంగారంగా విలసిలుతున్న సింగరేణి బొగ్గు బ్లాక్ లను కాపాడేందుకు 2024 ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను సింగరేణి లో విజయ వంతం చేసి సింగరేణి సంస్థను కార్మికులు కాపాడుకో వాలని పిలుపునిచ్చారు.ఈ భారతదేశంలోని 160 బొగ్గు బ్లాక్ లను అనిల్ అంబానీ లాంటి గుత్తా పెట్టుబడుదారులను అమ్ముతుందన్నారు.,ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను కాపాడుకోకపోతే భవిష్యత్తు లో పేదరికన్ని నిర్మించలేమని ఈ దేశాన్ని కాపాడుకో లేమని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, సీఐటీయూ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఎరవల్లి ముత్యం రావు , నాయకులు ఉల్లి మొగిలి ,ప్రవీణ్ కుమార్, ఎస్ వెంకన్న, రాజేశం, మామిడాల శ్రీహరి, ఏ సంపత్, బి వినయ్, తదితరుల తో పాటు 50 మంది బ్రాంచ్ నాయకత్వం పాల్గొన్నారు.




## ఉద్యమ నేతను విమర్శిస్తే రాజకీయ మనుగడ ఉండదు.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 7, అక్షరం న్యూస్.**
తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ఉద్యమించిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులకు భవిష్యత్తులో మనుగడ ఉండదని మాజీ ఎం. పీ. టీ. సీ.సూర శ్యామ్ అన్నారు. బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 50 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఏనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేయలేదని, ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యమమే ఊపిరిగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, తొమ్మిది సంవత్సరాలు దేశం గర్వించదగ్గ స్థాయికి తీసుకు వెళ్ళిన మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావును కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విమర్శించడం సిగ్గుచేటని విమర్శించారు. చంద్రశేఖర్ రావుకు అండగా నిలిచి అనేక కేసులపాలై తెలంగాణ ఉద్యమంలో జైలు జీవితం గడిపి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన బాల్క సుమన్ ను ప్రజలు ఎం.పీ.గా, ఎమ్మెల్యే,గా గెలిపించి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేశారని గుర్తుచేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్థరహిత ఆరోపణలు చేయడం మానుకొని ఉద్యమ నాయకులనుగౌరవించాలని సూచించారు.ఈ సమావేశంలో కొయ్యడ అనిల్, కాలిచరణ్ రాజు రజన్ కుమార్,శివ, కోట. నరేష్, కల్వల. రాజు, చిలగాని. సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఫాతిమా షేఖ్, సేవలను గుర్తించాలి.

### గురుకుల పాఠశాలకు ఫాతిమా షేఖ్ పేరు పెట్టాలి.

### ముఖ్యమంత్రికు లేఖ రాసిన ఓ సామాన్య పౌరుడు.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 7,అక్షరం న్యూస్.**

భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమాషేక్ పేరు ను తెలంగాణా మైనారిటీ రెసిడెన్షియల్ బాలిక పాఠశాలలు, కళాశాలలకు పెట్టాలని సుల్తానాబాద్ పట్టనానికి చెందిన మొహమ్మద్ యూసుఫ్ అలీ అనే సామాన్య పౌరుడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కు లేఖ రాశారు.సావిత్రీ బాయి పూలేతో కలిసి బాలిక విద్యకు కృషి చేసిన మహిళ కు చరిత్ర లో అంతగా ప్రాముఖ్యత లభించలేదని,పూలే దంపతులు బాలికా విద్యకు కృషి చేస్తుండగా సమాజం అంగీకరించక పోవడంతో వారికి ఉస్మాన్ షేక్, అతని సోదరి ఫాతిమా షేఖ్ ఆశ్రయం కల్పించి పుణే నగరంలోని ఉస్మాన్ షేక్ నివాసంలో పాఠశాలను నెలకొల్పారని గుర్తు చేశారు.

ఫాతిమా షేఖ్ ఆధునిక భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్ర లో నిలిచి పోయారు.కానీ తన సేవలకు తగిన గౌరవం లభించలేదు. ఫాతిమా షేఖ్ గొప్ప తనాన్ని,ఆమె సేవల గురించిన ప్రస్తావన, ఆమె చరిత్ర, రాబోయే తరాలకు స్పూర్తి నింపేలా ఫాతిమా షేఖ్ సేవలను గౌరవిస్తూ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలకు, ఫాతిమా షేఖ్ నామకరణం తో తగిన గౌరవం ఇచ్చినట్లవుతుందని తన లేఖలో మనవి చేశారు. ఈమెయిల్ ద్వారా ముఖ్య మంత్రి కార్యాలయం తో పాటు, మంత్రి శ్రీధర్ బాబు కు పంపిన ఒక సామాన్యుడి లేఖ కు ముఖ్య మంత్రి కార్యాలయం ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## ప్రజల సమస్యలను పరిష్కరించడానికి హెల్ప్ లైన్ ప్రారంభం




**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 7/అక్షరం న్యూస్:**

ప్రజల సమస్యలను వెంట నే తీర్చడానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ బుధవారం హెల్ప్ లైన్ ప్రా రంభించారు. మీ సమస్య నా భాధ్యత పే రుతో హెల్ప్ లైన్ ప్రజలకు అందుబాటులో కి వచ్చింది ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే మదన్ మో హన్ దృష్టికి తీసుకెళ్ళడానికిసంప్రదించ వలసిన హెల్ప్ లైన్ నంబర్లు 72079765 65, 7032225344

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

### - ఎంపీపీ ఆరెల్లి దేవక్క




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్::**

ఊరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు... బుధవారం ప్రభుత్వం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా కాల్వచెర్ల,పన్నూర్,రత్నపూర్ గ్రామాల్లో వీధులు,మురికికాల్వలు,ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ప్రజలకు అవగాహన కల్పించారు.. అనంతరం గ్రామంలో దోమల నివారణ చేపట్టి ,పారిశుధ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,గ్రామా పంచాయతీ స్థాయిలో ఉన్న అధికారులుతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బుధవారం నుంచి 15వ తేదీ వరకు జరిగే, గ్రామ పంచాయతీలోని అధికారులతో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమంలో పాల్గొని ఊరూ పరిశుభ్రంగా ఉంచే విదంగా చూడాల్సిందే అని తెలియడంతో పాటు. ముఖ్యమంత్రి , ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రామగిరి మండలంలో అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో ఆరు గ్యారంటీలలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్, వర్తిపచేయనికి గ్యాస్ బుకింగ్ లో ఉండే సీరియల్ నెంబర్లు ను అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు గ్రామాలలో సర్వే చేస్తారు దీనికి ప్రజలందరూవారికి సహకరించాలని,అలాగే గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు ఉచితంగా 200 యూనిట్లు కరెంటు పొందుటకు గాను విద్యుత్ వినియోగదారులకు రేపటి నుండి మీ ఇంటికి వద్దకే వచ్చి మీటర్ బిల్లు కొట్టే సమయంలో వారికి మీరు రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డులను చూపించి వాళ్లకు సహకరించగలరని కోరడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను కచ్చితంగా నిర్వహిస్తూ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యాలయంలో ఎంపీడీఓ రమేష్,ఎంపిఓ భాస్కర్,ఎంపీటీసీ లు కొట్టే సందీప్,చిందం రమేష్, స్పెషల్ ఆఫీసర్లు, గ్రామ కార్యదర్శులు,నాయకులు,గ్రామ పంచాయతీలోని అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నార..

## ఆర్అండ్ బి రోడ్లను ఇష్టానుసారంగా తవ్వేస్తున్న రైతులు

### చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబం ధిత అధికారులు

### ఇబ్బందులుఎదుర్కొంటున్నవాహనదారులు

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 7/అక్షరం న్యూస్ :**

ఎల్లారెడ్డి మండలంలోని మీసాన్ పల్లి గ్రామ శివారులో కొందరు రై తులు ఆర్ అండ్ బి రోడ్డును పలుచోట్ల ఇ ష్టారాజ్యంగా తవ్వి పైప్ లైన్లను తీసుకెళ్లినా సంబంధిత శాఖ అధికారులు చూసి చూడ నట్లు వ్యవహరిస్తున్నారే తప్ప వారిపై ఎ లాంటి చర్యలు తీసుకోవడం లేదు. గ్రామ శివారులోని ఎర్రగడ్డ ప్రాంతంలో రెండుచోట్ల అలాగే గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప క్కన ఒక చోట కొందరు రైతులు ఆర్ అండ్ బి రోడ్డును ఎలాంటి అనుమతులు లేకుం డా ధ్వంసం చేసి పైప్ లైన్ తీసుకెళ్లారు. పై ప్ లైన్ పూడ్చిన తర్వాత రోడ్డుపై తీసిన గుంతలలో నామమాత్రంగా మట్టి, మొరం వేసినప్పటికీ అది గుంతల మయంగామారి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గుర వుతున్నారు.గత రెండు నెలల క్రితం భిక్క నూరు గ్రామానికి చెందిన చాకలి పోచయ్య అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తూ పైప్ లై న్ తీసిన గుంతలో పడి తీవ్ర గాయాలపా లయ్యాడు. దీంతో అతని కాలు ఫ్రాక్చర్ అ యి ఆస్పత్రి పాలయ్యాడు. ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు ను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకొని రోడ్డును మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, ప్రజలు కోరు తున్నారు.



## రామగుండం కార్పొరేషన్ లో అవినీతిపైన విచారణ జరిపించాలి

### మేయర్ అనిల్ కుమార్ అభివృధి నిధుల పై శ్వేత పత్రం విడుదల చేయాలి.లేదా రాజీనామా చేయాలి.

### జూపాక శ్రీనివాస్ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 7/అక్షరం న్యూస్:**

రామగుండం కార్పొరేషన్ లో 50 డివిజన్లో నాలుగు సంవత్సరాల కాలంగా ఎలాంటి అభివృద్ధి చేయకుండా అవినీతికి పాల్పడుతున్న అధికారులు మేయర్ పైన విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఎలాంటి టెండర్లు లేకుండా బినామీ పేర్ల తోటి కాంట్రాక్టు అప్పగించి లక్ష రూపాయలు ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారు. బతుకమ్మ సమయంలో కూడా ప్రజాధనాన్ని మింగేశారు.మున్సిపాలిలో కొనుగోలు చేసిన వాహనాల అవినీతి భాగోతం అందరికీ తెలిసిందే.50 డివిజన్లో ఎక్కడ చూసినా రోడ్లు అధ్వానంగా మారాయి డ్రైనేజీ సిస్టం పనిచేయడం లేదు. మౌలిక వసతులు మరిచిపోయి అవినీతి పనిలోనే మునిగి పోయారు.రామగుండం కార్పొరేషన్ మేయర్ అనిల్ కుమార్ నిధుల విడుదల పైన,అభివృద్ధి పనుల పైన శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఆంధ్ర పాలకుల నుండి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఇంకా ఆంధ్ర ఆదిపత్యంలోనే పూర్తిగా కార్పొరేషన్ అవినీతి కేంద్రంగా మారింది వీటిపైన తక్షణమే చర్యలు తీసుకొని అవినీతి అరికట్టాలిలేనియెడల సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.రామగుండం పాలసీమకు ప్రాంతంలో సింగరేణి ఎన్ టి పి సి ఆర్ ఎఫ్ సి ఎల్ అనేక పరిశ్రమలు ఉన్న అభివృద్ధి మాత్రం శూన్యం.ప్రతి వాడ లో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న వీటిపైన స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి పరిష్కారం చేయాలని కోరారు.

## కార్మికుల హాజరు పట్టికను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్: కుడుముల సత్య నారా యణ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 7/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచడమే ధ్యేయంగా పారిశు ధ్ధ్య కార్మికులు పనిచేయాలనిస్థానికమున్సి పల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అన్నారు.ఈ మేరకు ఆయన బుధవారం తె ల్లవారుజామున పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట పారిశుద్ధ్య కార్మికుల హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యకార్మికు లు విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయరాద ని సూచించారు. పట్టణంలోని ప్రతివార్డులో రోడ్లను మురికికాలువలనుఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని అన్నారు

## గోపాలమిత్రకు పే స్కేల్ వర్తింపజేసి శాశ్వత ఉద్యోగాలు కల్పించాలి



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖలో గోపాల మిత్రులుగా గత 23 సంవత్సరాలుగా 1530 సభ్యులము విధులు నిర్వహిస్తున్నామని పశుసంవర్ధక శాఖలో అనేకమంది క్షేత్రస్థాయి సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ప్రతి కార్యక్రమం విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుకు వినతిపత్రం అందజేసి గోపాల మిత్రులకు పే స్కేల్ వర్తింప జేసి శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరణ చేయాలని వినతిలో కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశు కృతిమ గర్భాధారణ ప్రతి ఏట దాదాపు 14 లక్షల పశువులకు కృత్రిమ గర్భాధారణ చేయగా సుమారు మూడు లక్షల దూడలు పుట్టడం జరుగుతుందని టీకాలు వేయడం పశు బీమా చేయడం పశు వైద్యుల పర్యవేక్షణలో ప్రథమ చికిత్సలు చేయడం జరుగుతుందని తెలిపారు పశుగ్రాసం పెంపకం విజయ డైరీ యొక్క కార్యక్రమాలు రైతులకు అవగాహన సదస్సులు తదితర అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయడంలో బాధ్యతగా ముందస్తున్నామని తెలియజేశారు మా యొక్క 23 సంవత్సరాల అనుభవం మరియు వయస్సును మానవీయకోణంలో పరిగణలోకి తీసుకొని గోపాల మిత్రులను పేస్కేల్ తో కూడిన శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని అలాగే ప్రమాద బీమా మరియు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు ఉచితంగా రైతులకు సీమన్ ఇచ్చినట్లయితే పాడి పరిశ్రమ ఇంకా అభివృద్ధి చెంది తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పెద్ది సమ్మయ్య మల్లెత్తుల తిరుపతి ఉపాధ్యక్షులు గోపతి ప్రవీణ్ పంజాల సురేష్ జాయింట్ సెక్రటరీ కే కుమార్ ఎన్ శ్రీనివాస్ బి నరేష్ కార్యవర్గ సభ్యులు డి రవీందర్ కే శ్రీనివాస్ కే ఓదేలు ఎం మల్లేశం యు తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## చలో నల్గొండ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### నాగార్జునసాగర్ నియోజకవర్గ సమన్వయ కర్తగా మాజీ ఎమ్మెల్యే: జాజాల సురేందర్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 7/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డినియోజకవర్గ స మన్వయకర్తగా ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ను నియమించడం పట్ల పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీ ష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. బుధవా రం ఆయన ఎల్లారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకరులతో మాట్లా డుతూ నల్గొండ లో జరగబోయే బహిరంగ సభ జన సమీకరణ నిమిత్తం స్థానిక మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ ను నా గార్జునసాగర్ నియోజకవర్గ సమన్వయ కర్తగా నియమించినందుకు పార్టీ అధినేత కేసిఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలుతెలిపా రు. రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులను కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ కు అప్పగించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపా రు. కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హ క్కులను కాపాడుకునేందుకు 'చలో నల్ల గొండ' భారీ బహిరంగ సభ ఫిబ్రవరి 13న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఆర్ జి 1 ఏరియా లో ఘనంగా 57వ క్రీడ వార్షిక దినోత్సవ వేడుకలు

### జీఎం చింతల శ్రీనివాస్ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 7/అక్షరం న్యూస్:**

వర్క్ ఫీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ రామగుండం ఏరియా.1 ఆధ్వర్యంలో 57వ క్రీడా వార్శికోత్సవ వేడుకల కార్యక్రమం సి.ఇ.ఆర్ క్లబ్ లో బుధవారం సాయత్రం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జియం ఆర్జీ-1 అండ్ డబ్ల్యు పిఎస్ జిఏ ప్రసిడెంట్ చింతల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు శ్రీమతి చింతల లక్ష్మి శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ స%శీ%దర్భంగా ఆర్జి1లో వివిధ గనులు,డిపార్ట్ మెంట్లలో పని చేస్తున్న ఉద్యోగులు, మహిళ ఉద్యోగినులకు గతంలో వివిధ అంశాలలో డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ అధ్వర్యంలో క్రీడా పోటీలలో గెలుపొందిన అభ్యర్థులకు జీఎం చింతల శ్రీనివాస్ సేవా సమితి అధ్యక్షురాలు లక్ష్మీ శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానోత్సవం చేశారు. అనంతరం సాంస్కతిక కార్యక్రమాలు జరిగాయి.

ఈ సందర్భముగా జియం మాట్లడుతూ ప్రతి సంవత్సరము ఉద్యోగుల మానసికోల్లసానికి ఆత్మ స్థైర్యం పెంపొందించుటకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని ఈ క్రీడా పోటీలు మానసిక పరివర్తనకు ఎంతో దోహద పడతాయని తెలిపారు.

ఈ సందర్బంగా జియం కి డబ్ల్యూ పిఎస్ అండ్ జిఏ అధ్వర్యంలో క్రీడాకారులు సన్మానం చేసారు.

ఈ కార్యక్రమములో గుర్తింపు సంఘం ఏఐ.టి.యు.సి సెంట్రల్ సెక్రటరీ కె.స్వామి,సిఏంఓఏఐ జాయింట్ సెక్రటరీ రావుల దామోదర, డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ ఉపాధ్యక్షులు యస్ఓటు జియం రాంమోహన్, ఎజియం పర్సనల్, చీఫ్ కొ-ఆర్డినేటర్ సిహెచ్.లక్ష్మి నారాయణ,సీనియర్ పిఓ,హనరబుల్ సెక్రటరి బంగారు సారంగపాణి,ఏఐటియుసి ఆర్ జి 1 ఏరియా బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం,ఇతర అధికారులు, క్రీడ సూపర్ వైజర్ రమేశ్,కో-ఆర్డినేటర్ రాజయ్య, సత్యనారాయణ, క్రీడాకారులు,క్రీడా అభిమానులు, ఉద్యోగులు,స్థానికులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు




**కొడకండ్ల,జనవరి07(అక్షరం న్యూస్):**

ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలలో భాగంగా కొడకండ్ల గ్రామపంచాయతీలో బుధవారం రోజున గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలకు ప్రణాళికలను తయారు చేశామని గురువారం నుండి గ్రామంలో పారిశుద్ధ్యం పై గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ రవీందర్,ఎంపీడీవో నాగశేషాద్రి సూరి,ఎంపీటీసీలు,ఉద్యోగులు,ప్రజాప్రతినిధులు, ప్రజలు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత గంజాయికి బానిసకావద్దు...

### - గంజాయి పై అవగాహన కల్పించిన ఎస్సై వంశీధర్...



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 7/అక్షరం న్యూస్:-**

యువత గంజాయికి బానిస కావద్దని కేసముద్రం ఎస్సై మండ వంశీధర్ అన్నారు.బుధవారం నాడు ఇనుగుర్తి మండల కేంద్రంలో గంజాయి పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై వంశీధర్ మాట్లాడుతూ...గంజాయి సిగిరెట్కు యువత బానిస కాకుండా ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నతమైన స్థానాలకు ఎదగాలన్నారు.కొందరు విద్యార్థి దశలో వ్యసనాలకు బానిస అవుతున్నారని,అలాంటి వారిని తల్లిదండ్రులు గుర్తించి మాన్పించాలన్నారు.గంజాయి వినియోగిస్తున్న సరఫరా చేస్తున్న వారి జాబితాలను తయారు చేశామని వారు పద్ధతి మార్చుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణ స్టేట్ లెవెల్ అండర్-15 అండర్-20 కుస్తీ పోటీలను ప్రారంభించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే. నాయిని

**హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :**

హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియం లో తెలంగాణా అమెచూర్ వ్రేజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జరిగిన తెలంగాణ స్టేట్ లెవెల్ అండర్-15 అండర్-20 కుస్తీ పోటీలను మెన్ ఫ్రీ స్టైల్ గ్రీకో రోమన్ మరియు మహిళల కుస్తీ పోటీలకు ముఖ్య అతిథిగా ఈ రోజు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రేదు రోజులు సాగుతాయని , గెలుపు ఓటమిలను సమానంగా తీసుకోవాలని, నేటి ఓటమి రేపటి గెలుపు కు నాంది అని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి గా ఆడాలని, విద్యార్థులు చదువులకే పరమితం కాకుండా వివిధ రంగాల్లో వారికి స్వేచ్ఛను కల్పించాలని అన్నారు0. రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అజీజ్ ఖాన్, వరద రాజేశ్వర్ రావు, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, మానస రాంప్రసాద్, బిన్నీ లక్ష్మణ్, వీరగంటి రవీందర్, తాడిశెట్టి విద్యాసాగర్ నలబోల సతీష్, బండారి జనార్ధన్ గౌడ్, ఏసీపీ. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మానవులందరి సృష్టికర్త అయిన దేవుడు ఒక్కడే

- **ఈ జీవితం శాశ్వతం కాదు. శాశ్వత మైన జీవితం మరణానంతర జీవితం.**
- **సమాజ సంస్కరణ కోసం చేసిన హితబోధ మేరాజ్**
- **మేరాజ్ సందేశం షేఖ్ అబ్దుల్ బాసిత్ కొత్తగూడెం**

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.07/అక్షరం న్యూస్‌బీ మానవ సమాజం నిజ దైవాన్ని మరచి, భూమి మీద అధర్మం, అన్యాయం ,అరాచకం పెరిగి పోయిన ప్రతి సారి సృష్టి కర్త అయిన దైవం తన దాసులలో ఉత్తములను సందేశహరునిగా ఎన్నుకుని వారి ద్వారా తిరిగి సమాజం లో ఏకేశ్వరవాదం, న్యాయం ధర్మం నెలకొనేలా చేస్తాడు. అలా ఈ భూమి మీద లక్ష ఇరువై నాలుగు వేల మంది ప్రవక్తలు వివిధ కాలాలలో, వివిధ ప్రాంతాల్లో ప్రభవింప బడ్డారని ఇస్లాం బోధిస్తుంది. అలా పంపబడిన ప్రవక్తలలో అంతిమ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం.

### ప్రతి ప్రవక్త మానవాళికి అందించిన సందేశం ఒక్కటే .

ప్రతి ప్రవక్త మానవాళికి అందించిన సందేశం ఒక్కటే .మానవులందరికీ సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే. మానవులందరూ ఒకే జంట ఆదాం హవ్వాల సంతానం.

పరస్పర సోదరులు. ఈ జీవితం శాశ్వతం కాదు. శాశ్వత మైన జీవితం మరణానంతర జీవితం. ఆ శాశ్వత జీవితానికి, ఈ జీవితం ఒక పరీక్షా సాధనం. ఒక్కడైనా సృష్టి కర్తను ఆరాధిస్తూ, ఆయన ప్రవక్తలు చూపిన మార్గంలో జీవించే వారికి శాశ్వత జీవితం స్వర్గం. ఈ జీవితమే శాశ్వతం అనుకుని ఒక్కడైనా దైవాన్ని ఆయన ఆదేశాలను బేఖాతరు చేస్తూ జీవిస్తే మరణానంతర జీవితం శాశ్వతంగా నరకాగ్నికీ ఆహుతి కావాల్సి ఉంటుంది.

### మేరాజ్ అనగా అరబ్బీ లో అధిరోహించడం, లేదా నిచ్చెన అని అర్థం.

ఈ జీవితం సత్యాన్ని మానవాళికి తెలియజేయడానికి ఎన్నుకోబడిన అంతిమ దైవ సందేశహరుడు ప్రవక్త ముహమ్మద్ స.అ. సం జీవితం కాలంలో సంబవించిన అతి ముఖ్యమైన ఘటన మేరాజ్ సంఘటన. మేరాజ్ అనగా అరబ్బీ లో అధిరోహించడం, లేదా నిచ్చెన అని అర్థం. సృష్టి కర్త అయిన అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ స.అ.సం ను ఆకాశాల మీద కు రప్పించి సమాజ సంస్కరణ కోసం చేసిన హితబోధ ఈ సంఘటన ద్వారా తెలుస్తోంది. మేరాజ్ యాత్ర ఏ ఉద్దేశ్యం మేరకు జరిగిందో అల్లాహ్ తన ప్రవక్త ను పిలిచి ఏమని హితబోధ చేశాడో ఖురాన్ తెలుపగా, మేరాజ్ యాత్ర జరిగిన తీరును యాత్రలో జరిగిన సంఘటనలను హాదీసులు తెలియజేశాయి.

### ప్రవక్త మొహమ్మద్ (స.అ సం) ని సైతాన్ దారి మళ్లించడానికి ప్రయత్నం చేశాడు.

ఒక రోజు చీకటి పడిన తర్వాత కాబా గృహంలో గోడకు ఆనుకుని కూర్చొని ఉన్నారు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం. అప్పటికే ప్రవక్తగా నియమించబడి పన్నెండేళ్ళు గడిచిపోయాయి. జిబ్రయీల్ దూత వచ్చి ప్రవక్త సల్లెల్లాహు అలైహి వసల్లం ను జమ్ జమ్ బావి వద్దకు తీసుకుని వెళ్ళి హృదయాన్ని జమ్ జమ్ నీటి తో కడిగారు.మెరుపు కన్న వేగంగా పయనించే ఒక తెల్లని గుఱ్ఱము లాంటి విచిత్ర వాహనం తెప్పించబడింది. దారిలో అనేక సంఘటనలు జరిగాయి. సైతాన్ దారి మళ్లించడానికి ప్రయత్నం చేశాడు. కాని ప్రవక్త స.అ. సం పట్టించుకోలేదు.మొదటి మజిలీ బైతుల్ మఖ్దీస్ అక్కడికి చేరుకున్నాక ఇంతకు ముందు వచ్చిన ప్రవక్తలందరు నమాజ్ చేయడానికి వరుసల్లో బారులు తీరి నిలబడి ఉన్నారు.ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నాయకత్వంలో వారంతా నమాజ్ ఆచరించారు. ఆ తరువాత అతని ముందుకు, పాలు, నీళ్ళు, మద్యంతో నిండిన మూడు పాత్రలు తీసుకుని రాబడ్డాయి. ప్రవక్త ముహమ్మద్ సల్లెల్లాహు అలైహి వసల్లం పాలను స్వీకరించగా మీరు సహజ ధర్మాన్ని స్వీకరించారు అని జిబ్రయీల్ దూత సెలవిచ్చారు.

ఆ తరువాత ఒక నిచ్చెన తీసుకుని రాబడింది . దానిని అధిరోహించి మొదటి ఆకాశంలోకి వెళ్ళారు. అక్కడ మానవ జాతికి మూలపురుషుడు మొదటి ప్రవక్త ఆదాం అలైహిస్సలాం కలుసుకున్నారు . ఆయన కుడివైపు చూసి ఆనందిస్తున్నారు. ఎడమవైపు చూసి ఏడుస్తున్నారు. " ఎందుకలా చేస్తున్నారు? "అని అడుగగా,



"కుడివైపు స్వర్గం లో ఉన్న నా సంతానాన్ని చూసి సంతోషిస్తున్నాము. ఎడమవైపు నరకం లో ఉన్న నా సంతానాన్ని చూసి బాధపడుతున్నాను" అని సమాధానం ఇచ్చారు"

### మేరాజ్ యాత్ర ముఖ్య ఉద్దేశ్యం

స్వర్గ నరకాల శిక్షా బహుమానాల దృశ్యాలు కొన్ని ఇక్కడ చూపించటం జరిగింది.ఒకచోట తమ ధన మాన ప్రాణాలను ధర్మ రక్షణ కోసం దైవ మార్గం లో వెచ్చించిన వారు, ఒకవైపు నుంచి పంట కోస్తూ ఉంటే మరోవైపు నుంచి పంట పెరుగుతూ వస్తుంది. అంటే ఎన్నటికీ తరగని సుఖాలు అనుభవిస్తారు అన్నమాట. మరో చోట కొందరు దైవారాధన నమాజు విషయంలో అలసత్వం ప్రదర్శించే వారిని బండ రాళ్ళతో తలలను చితక్కొట్టే శిక్షను అనుభవించే దృశ్యం చూసారు ఇంకో చోట తమ సంపద నుంచి జకాత్, దాన ధర్మాలు చేయని వారు అతుకుల దుస్తులు ధరించి గడ్డి మేస్తున్న దృశ్యాలు చూసారు. మరోచోట విశృంఖల ప్రసంగాలు చేసి సమాజంలో కలహాలు, కల్లోలానికి పాల్పడిన వారి పెదాలు కత్తెరతో కత్తిరించే శిక్షను అనుభవించే దృశ్యాలు చూసారు. ఇంకోచోట ఉన్న బాధ్యతలను నెరవేర్చకుండా మరిన్ని బాధ్యతలను నెత్తిన వేసుకునే వారు అనుభవించే శిక్షను చూసారు. ఇచ్చిన బాధ్యత నెరవేర్చకుండా మరి బాధ్యతలు స్వీకరించేవారు జాగ్రత్త పడాలి. బాధ్యత రహితంగా మాట్లాడి తరువాత పశ్చాతాపం పొంది సరిదిద్దుకునే ప్రయత్నాలు చేసి విఫలం అయ్యే వారు అనుభవించే శిక్ష చూసారు. ఇంకోచోట, సాటి వారిని ఎగతాళి చేసి చిన్న చూపు చూసేవారు తమ శరీరం నుంచి మాంసం పిక్కోని తినే దృశ్యం చూసారు.

ఇతరులను పరోక్షంగా నిందించే వారు రాగి గోళ్ళ తో తమ రొమ్ములను ముఖాన్ని పిక్కుంటున దృశ్యాలు చూసారు.అనాథల సొమ్మును కాజేసేవారు వారి హక్కులను హరించే వారు ఒంటేలు లాంటి పెదాలతో అగ్నిని ఆరగిస్తూ కనిపించారు.ఇతరులను పీడించి వడ్డీ తిని వారు పాములతో నిండిన పెద్ద పెద్ద బాన పొట్టలతో పడి ఉండగా వచ్చే పోయే వారు వారిని తొక్కుకుంటూ వెళ్ళుతున్నారు. ప్రపంచంలో అక్రమ సంబంధాలు కలిగి ఉండేవారు తాజా మాంసం ఉన్నా కుళ్ళిన మాంసం తింటూ కనిపించారు. మరోచోట తమ అక్రమ సంతానాన్ని తన భర్తకు అంటగట్టిన స్త్రీలు వారి వక్షోజాల ఆధారం గా వ్రేలాడుతున్న దృశ్యాలు చూసారు.

ఇలా సమాజం లో జరిగే చెడులు వాటికి పడే శిక్షలను చూపించి సమాజం లోని మానవాళికి తెలిపి వారిని సంస్కరించి దైవ భీతి ఆదార సత్ సమాజ నిర్మాణం గావించడమే ఈ మేరాజ్ యాత్ర ముఖ్య ఉద్దేశ్యం.

### తల్లిదండ్రులతో మంచితనంతో వ్యవహరించాలి

"మేరాజ్ సందర్భంగ ముస్లిం సమాజానికి రోజు అయిదు సార్లు తప్పని సరిగా నమాజ్ ఆచరించే ఆజ్ఞ ఇవ్వడం జరిగింది. అలాగే సమాజంలో పరస్పర ప్రేమానురాగాలు శాంతి సామరస్యాలు వెల్లువిరియాలని మానవులు అనుసరించ వలసిన నైతిక విలువలను ఖురాన్ లోని సురే బనీఇస్రాయిల్ లోని కొన్ని వాక్యాలు ఇవ్వడం జరిగింది. అందులోని ఆజ్ఞలు"

ఈ సృష్టికి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే. మానవులంతా ఆయననే ఆరాధించాలి. ఆయన ఆదేశాలకు అనుగుణంగా జీవించాలి. తల్లిదండ్రులతో మంచితనం తో వ్యవహరించాలి.

వారిలో ఒక్కరు గాని ఇద్దరు గాని ముసలివారై ఉంటే వారిని 'ఉఫ్ ' అని కూడా అనకండి. బంధువుల, అగత్యపరుల, బాటసారుల, పొరుగువారి హక్కులు చెల్లించాలి. అనాథల సొమ్ము తినే వారు అగ్ని తో కడుపు నింపుకుంటారని,వృథా ఖర్చు చేయకండి. వృథా ఖర్చు చేసే వారు సైతాను సోదరులని, అలా అని పిసినారి తనం కూడా వలదు. మద్యే మార్గం అనుసరించాలి. సంపాదించిన ధనాన్ని అగత్యపరుల, అనాథల, అవసరార్థుల అవసరాలు తీర్చి పుణ్యాలు మూట కట్టుకునే ప్రయత్నం చేయాలి. వ్యభిచారం దరిదాపుల్లోకి కూడా వెళ్ళకండి అది బహు చెడ్డ మార్గం. పేదరికానికి బయపడి సంతానాన్ని హత్య చేయకండి. మేము వారికి ఉపాధిని ఇస్తాం. మీకు ఇస్తాం ...

మానవ ప్రాణం చాలా విలువైనది.

అన్యాయంగా ఏ ప్రాణిని హతమార్చకండి.

అన్యాయంగా ఒక మనిషి ప్రాణం తీస్తే యావత్ మానవాళి ప్రాణం తీసినట్లు, ఒక మనిషి ప్రాణం కాపాడితే యావత్ మానవాళి ప్రాణాలు కాపాడినట్లు.

వాగ్దాన భంగం చేయకండి.వాగ్దాన భంగం మనుషుల మధ్య నమ్మకాన్ని వమ్ము చేస్తుంది.

వ్యాపారం మానవ అవసరాలు తీర్చే ఒక సాధనం. అందుకే తూనికలలో, కొలతల్లో దండికి పాలు పడకండి. అతిగా అనుమానించకండి, కొన్ని అనుమానాలు మహా పాపాలు అవుతాయి. తెలియని విషయాలు వెంట పడకండి. కళ్ళు, చెవులు, మనసు , నాలుక విషయం లో దైవానికి సమాధానం చెప్పుకోవలసి ఉంటుంది.

భూమి మీద నిక్కుతూ, నీలుగుతూ, గర్వం గా నడవకండి. మీరు ఎంత గర్వించిన భూమిని చీల్చను లేరు ఆకాశం ఎత్తుకు చేరను లేరు. ఇలా ఈ మేరాజ్ యాత్ర ద్వారా సమాజ సంస్కరణ చేయడానికి అనుసరించ వలసిన మార్గం ప్రవక్త ముహమ్మద్ సల్లెల్లాహు అలైహి వసల్లం కు తెలియజేయడం జరిగింది. సకల చెడులకు ఆలవాలమైన విశ్వం ను కేవలం ఇరువై మూడు సంవత్సరాల స్వల్ప వ్యవధిలోనే నైతిక విలువలతో కూడిన దైవభీతి ఆదార సత్ సమాజానికి నిర్మించారు ప్రవక్త.

నేటికీ 1450 సంవత్సరాలు గడిచినా ఇంకా ఆ నైతిక పునాదు మీద ప్రపంచం లోని మూడోవంతు మానవులు జీవనం సాగిస్తున్నారు. ఈ మేరాజ్ సందర్భంగా మనం కూడా ఆ నైతిక విలువలను అనుసరించి సమాజం లో మంచి వారిగా జీవిస్తూ, మంచిని వ్యాపింపజేస్తూ శాశ్వత పరలోక జీవితం స్వర్గ మయం చేసుకునేందుకు ప్రయత్నిద్దాం.

## పరిశుభ్రమైన మంచినీటిని కార్మిక వాడల్లో అందించేందుకు చర్యలు తీసుకోవాలి

- **ఫిల్టర్ బెడ్ ను సందర్శించిన సింగరేణి కాలనీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటిసి నాయకత్వం**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.07/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం కార్పొ రేట్ లోని ఫిల్టర్ బెడ్ లో మంచినీటి సరఫరా పరిస్థి తులను పరిశీలిం చడానికి సివిల్ డిపార్ట్మెంట్ అధికారి డిప్యూటీ సూపర్డెంట్ ఇంజనీర్ రవి తో కలిసి ఏఐటీయూసీ నాయకులు ఫిల్టర్ బెడ్ ఛాంబర్ లను అదేవిధంగా మంచినీటి చాంబర్ ను మరియు క్లోరినైజేషన్ ప్లాంటును పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వాడల్లో పరిశుభ్రమైన మంచినీటిని సరఫరా చేయాల్సిందిగా కోరారు. అందుకు స్పందించిన సివిల్ అధికారి చాంబర్ల పర్యవేక్షణ గురించి దానిలో నీటిలో పేరుకుపోతున్న నాచు అదే విధంగా ఆయిల్ పేరుకు పోతుందని, దాన్ని ప్రతి రోజు శుభ్రం చేయటానికి మనుషుల్ని కేటా ఇస్తున్నామని, అదేవిధంగా పరిశుభ్రమైన మంచినీటిని కార్మిక వాడలకు మరియు కార్పొరేట్ లో ఉన్న అన్ని డిపార్ట్మెంట్లకు సరఫరా చేస్తున్నామని, మంచినీటి సరఫరాలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా నిత్యము పరిశీలిస్తామని తెలియచేశారు. ఈ పర్యవేక్షణలో యూనియన్ నాయకులు రా వాటర్ ఛాంబర్ లను మరియు మంచినీటి చాంబర్లను చూసి వాటి మెయింటెనెన్స్ ప్రస్తుతం బాగానే ఉన్నట్టుగా గుర్తించడం జరిగిందని, భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా మంచినీటి సరఫరాను మెరుగైన రీతిలో సరఫరా చేసి కార్మికులకు వారి కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటిని అందించాలని కోరడం జరిగింది. అదేవిధంగా రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని కార్మికవాడల్లో నీటి కొరతలేకుండ చూడాలని ఆయన్ని కోరారు. ఈ కార్యక్రమం లో వంగా వెంకట్ సెంట్రల్ సెక్రెటరీ, జి వీరాస్వామి సెంట్రల్ ఆర్గనైజర్ సెక్రెటరీ, ఎస్వీ రమణమూర్తి కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ, రాములు, గట్టయ్య నితిన్, క్రిస్టఫర్, బడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మద్యం,మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- **ఏఐఎస్ఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన కొత్తగూడెం డిఎస్పి రెహమాన్**




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.07/ అక్షరం న్యూస్: యువత మద్యం, ాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని , అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ 2024 క్యాలెండర్ ను కొత్తగూడెం సబ్ డివిజన్ డిఎస్పి రెహమాన్ ఆవిష్కరించారు. సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం విద్యార్థుల్లోైతన్యం తెచ్చే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా, జిల్లా నాయకులు హరీష్, గోవిందు, శ్రీను, ప్రతాప్, రణధీర్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సిండికేట్ అండదండలతో గల్లీకో బెల్ట్ షాప్

- **బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోండి : పోతురాజు రవి**
- **బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ పోతురాజు రవి ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు పిర్యాదు**



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /ఫిబ్రవరి.07/ అక్షరం న్యూస్ బీ కొత్తగూడెంలో నిబంధనలు విరుద్ధంగా 24 గంటలు మద్యం సరఫరా చేస్తు పచ్చని సంసారాలను చిత్తుచేయడమే కాక ఉజ్వల భవిష్యత్ ఉన్న యువతను మత్తులో మునిగెలా చేస్తున్న బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ పోతురాజు రవి లిఖితపూర్వక పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ నిబంధనలను గాలికి వదిలేసిన మద్యం సిండికేట్ మాఫియా రాజకీయ నాయకుల అండదండలతో గల్లీకో బెల్ట్ షాప్ పెట్టి అధిక లాభాలను కొల్లగొట్టి మద్యం వ్యాపారం నిర్వహిస్తు స్థానిక ప్రజలను ఇబ్బంది పెడుతూ యువతను మత్తుకు బానిసలుగా మారుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. వైన్ షాప్ నిర్వాహకులు సిండికేట్ గా ఏర్పడి చిన్న చిన్న కిరాణా షాపుల వాళ్ళను , నిరుద్యోగ యువకులను బెల్ట్ షాపులు పెట్టేలా ప్రోత్సహించి అధిక ధరలకు మద్యం సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. 20 వేలు ఉంటే చాలు బెల్ట్ షాప్ పెట్టుకోండి నెలకు ఉన్న చోట కదలకుండా ప్రతి నెల లక్షల లాభం అంటు ఆశ పెడుతు గల్లీ గల్లీలో బెల్ట్ షాపులు పెట్టించి నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు చేస్తున్నారన్నారు. ఎనీ టైమ్ మద్యం లభించడంతో కుటుంబ కలహాలతో పాటు, యువకుల మధ్య తరచుగా గొడవలు కూడా జరుగుతున్నాయన్నారు. బెల్ట్ షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకుని వైన్ షాపుల్లో అన్ని బ్రాండ్ ల మద్యం అమ్మకాలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ టౌన్ జనరల్ సెక్రటరీ ఆనంద్ అగర్వాల్, సునీల్, సందీప్, అలీ భాయ్, షారుక్, రాకేష్, నవీన్, అఖిల్, శివ తదితరులు ఉన్నారు.

## జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ లను మర్యాద పూర్వకంగా కలిసిన డిఎస్పీ: రెహమాన్

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఫిబ్రవరి.07/ అక్షరం లీగల్ న్యూస్‌బీ కొత్తగూడెం కోర్టులో విధులు నిర్వహిస్తున్న రెండవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే. సాయి శ్రీ, ని, మూడవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి.శివ నాయక్ లను కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రెహమాన్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనతో లక్ష్మీదేవి పల్లె సబ్ ఇన్స్పెక్టర్ పి. సంతోష్ ఉన్నారు.



## సతుపల్లిలో ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు ఘన సన్మానం

**?ఐఎన్టీయూసీ సంఘం బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలి బీరజాక్**

ఖమ్మం జిల్లా/ సతుపల్లి /ఫిబ్రవరి.07/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన ఎం.డి.రజాక్ సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి నాయకులు తీగల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సత్తుపల్లి జె.వి.ఆర్ ఓసిపి , జె.వి.ఆర్ సి.హెచ్.పి , కిష్టారం ఓసిపి నాయకులు , ఉద్యోగస్తులు బుధవారం పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టి.యుసి నాయకులు , కార్యకర్తలు రజాక్ కు కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి బాధ్యతలు అప్పజెప్పినందుకు ఆనందాన్ని వ్యక్త పరిచారు. క్రమశిక్షణ అంకితభావం, కొత్తగూడెం ఏరియా కార్మిక సమస్యలపై అవగాహన కలిగి ఉండి, ట్రేడ్ యూనియన్ లో ఎంతో అనుభవం ఉన్న రజాక్ ను ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా నియమించిన ఐ.ఎన్.టి.యు.సి ప్రెసిడెంట్ డాక్టర్ సంజీవరెడ్డి , రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కి ధన్యవాధాలు తెలిపారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా కార్మికులకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరిస్తానని ఐఎన్టీయూసీ యూనియన్ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు తీగల క్రాంతి కుమార్ , నాగేశ్వరరావు , కే.వెంకటేశ్వరరావు, ఖాజామొయినుద్దీన్, రఫీ, నరేందర్, కిషన్ రావు, డి.లింగమూర్తి ,రత్నాకర్, ఆజాద్ , రామ్ చందర్, అఫ్రోజ్ , మహేష్ , దాసరి శ్రీనివాస్, లింగమూర్తి , రాములు , సంజీవరావు, కల్వల శ్రీనివాస్ , సత్యనారాయణ డేవిడ్ రాజు, జనగం శ్రీనివాస్ ,ఇతరులు పాల్గొన్నారు.



# నులి పురుగుల నివారణకు విద్యార్థులందరికీ మాత్రలు అందించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలి

- ఫిబ్రవరి 19 లోపు 100% విద్యార్థులకు మాత్రలు అందించాలి.
- ఆశా, అంగన్వాడీ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి
- వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ.



వికారాబాద్, ఫిబ్రవరి 7, అక్షరం న్యూస్ :

వికారాబాద్ జిల్లాలో ఈ నెల 12వ తేదీన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అదనంపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి టాస్కోర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ . నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, జిల్లాలోని అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, కళాశాలలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈనెల 19వ తేదీలోగా జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులందరికీ 100 శాతం నివారణ మాత్రలు అందించే లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రతి సంవత్సరం 1 నుండి 19 సంవత్సరాల వయసు వరకు రెండుసార్లు మాత్రలు అందించడం జరుగుతుందని, 2 సంవత్సరాల వయసు లోపు వారికి అర మాత్ర, 2 నుండి 19 సంవత్సరాల వయసు వారికి 1 మాత్ర అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మాత్ర వేసుకునే ముందు విద్యార్థులు భోజనం చేసే విధంగా ఉపాధ్యాయులు, అధికారులు పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా, అంగన్వాడి వర్కర్లు పాల్గొని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాల్వన్ కుమార్, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకాదేవి , జిల్లా సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, మెప్మా పీడీ రవికుమార్ , డిఐఓ డాక్టర్ బుచ్చిబాబు, స్టాటిస్టికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నదీ జలాలపై శాస్త్రీయ పరిష్కారం అవసరం..

- కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత సరికాదు..
- రాజకీయ ప్రయోజనాల కోసమే కేంద్రం కోట్లాటలు..
- ఆర్నెళ్లలో ప్రభుత్వం కూలుతుందనే శాపనార్థాలు తగవు..
- తెలుగు రాష్ట్రాలు విడిపోయినా ప్రజలు విడిపోకూడదు...
- ఎంత సీరియస్ కండీషన్‌కు వెళ్లానో అంత త్వరగా రికవరీ..
- విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని
- ఆరోగ్యం మెరుగయ్యాక తొలిసారి ఖమ్మానికి...జిల్లా కమిటీ స్వాగతం..



ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్)

నదీ జలాల సమస్యపై శాస్త్రీయ పరిష్కారం అవసరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఆంధ్రా, తెలంగాణ మధ్య కృష్ణా నదీ జలాల సమస్య ద్వారా కేంద్రం లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. కృష్ణా రిజర్వాయర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)కి కృష్ణా నదిపై ప్రాజెక్టులను అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని పేర్కొన్నారు. ఆర్నెళ్లలో ప్రభుత్వం కూలుతుందని బీఆర్ఎస్ చేస్తున్న వ్యాఖ్యలను తమ్మినేని ఖండిరచారు. అస్వస్థత నుంచి బయటపడిన తర్వాత తొలిసారి బుధవారం ఖమ్మం వచ్చిన వీరభద్రానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవనం వద్ద ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలు విడిపోయినా ప్రజలు విడిపోకూడదని సీపీఐ(ఎం) సిద్ధాంతం అన్నారు. కేంద్రం లిటికేషన్స్ సృష్టించి లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు కేంద్రం అనేక హామీలు ఇచ్చిందన్నారు. కానీ ఆ హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చకపోగా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని తరలించే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాల మధ్య తగవులు పెడుతోందని ఆరోపించారు. దేశం మొత్తానికి ఒకే ఎన్నిక ఉండాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన కేంద్రం కమిటీ ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంలో భాగమే తప్ప మరొకటి కాదన్నారు.

## ప్రతిపక్షాలను అణచివేసే ధోరణి

కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలను అణచివేసే ధోరణి అవలంబిస్తోందన్నారు. కేరళలో కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా గురువారం జరిగే ఆందోళనకు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ మద్దతు ఇచ్చిందన్నారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక , మతతత్వ, అప్రజాస్వామిక విధానాలను నిరసిస్తూ ఈనెల 16వ తేదీన నిర్వహించే గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. పెరుగుతున్న ధరలు, కార్మికవర్గం అసంతృప్తి, మైనార్టీలను లేకుండా చేసే ధోరణిపై బీజేపీ దృష్టి సారించిందన్నారు. రామాలయం నిర్మాణంతో లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. ఇప్పటికీ 9 సార్లు కూటమిలు మార్చిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వైఖరిని దేశ ప్రజలు అసహించుకుంటు న్నారని తెలిపారు. జాతీయంగా ఇండియా కూటమి మధ్య వైరుధ్యాలు తగ్గించి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని తిప్పికొడతామని ధీమా వ్యక్తం చేశారు.

## అహంకార ధోరణితోనే బీఆర్ఎస్ ఓటమి...

బీఆర్ఎస్ అప్రజాస్వామిక, అహంకార ధోరణిని సీపీఐ(ఎం) నిరసించిందన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల్లో రెండిరటిని అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తమ పార్టీ స్వాగతించిందన్నారు. అప్రజాస్వామిక విధానాలకు ప్రజలు ఎలా గుణపాఠం చెబుతారో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. కేసీఆర్ ఓటమి తప్ప కాంగ్రెస్ విజయం కాదన్నారు. ఆరు నెలల్లో ప్రభుత్వం కూలుతుందనే బీఆర్ఎస్ శాపనార్థాలు సరికాదని తమ్మినేని అన్నారు. ధరణి భూ సమస్యలు, రైతులు, వ్యవసాయ కూలీలు, అసంఘటిత రంగాల కార్మికుల సమస్యలు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు తదితర సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తమ్మినేని కోరారు.

పాలేరు పాతకాలువకు నీరివ్వాల్సిందే...

పాలేరు పాతకాలువ ఆయకట్టు పరిధిలో 14,500 ఎకరాలుండగా దానిలో 7వేల ఎకరాల్లో యాసంగి వరి, చెరకు తదితర పంటలు సాగయ్యాయని వీటికి నీరు ఇచ్చేలా ముగ్గురు మంత్రులు బాధ్యత తీసుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. సాగు, తాగునీటి ఎద్దడి రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తాను ఆరోగ్యం ఎంత సీరియస్ కండీషన్‌కు వెళ్లిందో అంత త్వరగా కోలుకున్నానని, ప్రస్తుతం తన ఆరోగ్యం గురించి ఎలాంటి ఆందోళన అవసరం లేదని పేర్కొన్నారు. అంతకుముందు తమ్మినేనికి సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) జాతీయ నాయకులు ఎం.సాయిబాబు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బండి రమేష్, బుగ్గవీటి సరళ, వై.విక్రమ్, బొంతు రాంబాబు, కళ్యాణం వెంకటేశ్వరరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## 42 డివిజన్లో రోడ్డు కాంట్రాక్టు దక్కించుకొని ఇప్పటివరకు రోడ్డు వేయలేదని కార్పొరేటర్ ధర్నా

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 7/అక్షరం న్యూస్:

42వ డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ ఆఫీస్ లో ధర్నా నిర్వహించి అనంతరం అడిషనల్ కలెక్టర్,కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.గోదావరిఖని పట్టణంలోని మేదరిబస్తి, కళ్యాణ్ నగర్, మేకల మార్కెట్ సిసి రోడ్డు వేయటానికి టెండర్ ద్వారాకాంట్రాక్ట్ దక్కించుకొని సంవత్సరం పైబడి జాప్యం చేస్తున్న కాంట్రాక్టరైపై చర్యలు తీసుకోవాలని జెసిని కోరారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 42వ డివిజన్ లో మేదరిబస్తి, కళ్యాణ్ నగర్ లోని మేకల మార్కెట్ ఏరియాల నందు సిసి రోడ్లువేయుటకు గాను బుద్దె తిరుపతి అనే కాంట్రాక్టర్ టెండర్ దక్కించుకున్నాడు.పట్టణ ప్రగతి నిధుల ద్వారామేదరిబస్తి సిసి రోడ్డుకు గాను 45 లక్షలు,మేకల మార్కెట్ సిసి రోడ్డుకు 15 లక్షలకు ఈ టెండర్ తీసుకొని సంవత్సర కాలం దాటింది.అయినా నేటి వరకు రోడ్డు పనులు చేపట్టలేదు.42వ డివిజన్ లో వ్యాపార సముదాయానికి ప్రధాన కేంద్రంగా ఉన్న మేదరిబస్తి, కళ్యాణ్ నగర్ లోని వ్యాపారస్తులు,ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి.సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని రోడ్డు పనులు త్వరగా ప్రారంభించే విధంగా చూడాలని అదనపు కలెక్టర్ కు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

## గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ




పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అరుణ శ్రీ అడిషనల్ కలెక్టర్ బుధవారం టీజీయూఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నున్సావత్ మోతీలాల్ అజ్మీర బాలు నాయక్ లతో పాటు ఉపాధ్యక్షులు అజ్మీర రమేష్ నాయక్ లావుడ్యా సునీత కోశాధికారి అజ్మీర స్వామి నాయక్ సంయుక్త కార్యదర్శులు ఇస్లావత్ శ్రీనివాస్ గుగులోతు రవి నాయక్ నున్సావత్ రాజు నాయక్ మరియు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## తల్లాడ ప్రభుత్వ హైస్కూల్లో ప్రత్యేక సమావేశం...

ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్)

తల్లాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హెచ్ఎం ప్రసూనా, మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్, నోడల్ ఆఫీసర్ రఫిక్ పాషా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల సమయపాలన పాటించాలని, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాలను సవర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. అంతేకాకుండా అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారు టిటిపి ప్రోగ్రాం నందు టిఎల్ఎం తయారు చేయు విధానం ద్వారా విద్యార్థులకు సులభంగా విద్యాబోధన జరుగునట్లు వివిధ కార్యక్రమాల ద్వారా తెలియజేశారు. ఈ ప్రయోగాల ద్వారా ఉపాధ్యాయులను భాగం చేసి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సెక్రెటరీ రఫిక్ పాషా, ప్రతినిధులు జగన్నాథం చైతన్య , పాల్గొన్నారు.



## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

- జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్వప్నరాణి



జనగామ జిల్లా /రఘునాధపల్లి /( అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 07: బడిఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్వప్నరాణి అన్నారు. మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ వెనుకాల గల 13,14, వార్డులలో వలసలు వెళ్లె పిల్లల తల్లిదండ్రుల కు, అంగన్వాడీ టిచర్లకు బాలల పరిరక్షణ పై అవగహనకల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బడిఈడు పిల్లలను ప్రతి రోజు తప్పనిసరిగా పాఠశాల, అంగన్వాడీ సెంటర్లకు పంపించాలని సూచించారు. అనాథ పిల్లలను గుర్తించి వారిని బాలసదనంలో చేర్పించాలని, పిల్లల నడవడి పై తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధతీసుకొని వారు చెడు వ్యవసనాలకు అలవాటు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాల్య వివాహా లు చేయడం చట్టరిత్యా నేరమని 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే ఆడపిల్లలకు పెండ్లి చేయాలని దీని పై అంగన్వాడీలు గ్రామాల్లో అవగహనకల్పించాలన్నారు. చిన్నారులు అంగన్వాడీ సెంటర్లలో ఇచ్చె పౌష్టికాహారం తీసుకొవడం వల్ల తల్లి బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. బాలలకు ఏదేని సమస్యలు తలెత్తితే 1098 టోల్ ఫ్రీ నెంబర్కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇన్నారెడ్డి, ఉపాధ్యాయుడు టేకులపల్లి జంపయ్య, పాషా, అంగన్వాడీ టీచర్లు రేణుక, శ్రీలత, కవిత, రాజమని, గ్రామస్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఆస్తులను కాపాడండి

**స్పెషల్ ఆఫీసర్ కు గ్రామస్తుల వినతి**



హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామపంచాయతీ ఆస్తులను కాపాడాలని గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపిఓ నాగరాజుకు గ్రామస్తులు వినతిపత్రం అందించారు. బుధవారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో గ్రామపంచాయతీ ఆస్తుల గూర్చి చర్చించారు. గ్రామంలో ఉండే గ్రామ పంచాయతీ స్థలాలు అన్యక్రాంతమవుతున్నాయని, గ్రామపంచాయతీ ఆస్తులు అక్రమార్కులకు చేతుల్లోకి వెళ్తున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. గ్రామంలోని బంజెరు దొడ్డిలో ఉండే స్థలం స్థానిక నాయకులు కబ్జా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని గ్రామపంచాయతీ స్థలాలలో బోర్డులు పెట్టి, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని స్పెషల్ ఆఫీసర్ ను కోరారు. గ్రామంలో ఉండే పాల కేంద్రం భవనంను నేలమట్టం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దానిని అడ్డుకోవాలని స్పెషల్ ఆఫీసర్ కు విన్నవించారు. త్వరలో ఈ సమస్యను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో సంగ ఐలయ్య, బొల్లంపల్లి రాజు, బి.సంపత్, గ్రామస్తులు ఉన్నారు.

## నక్సలైట్ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురించేస్తూన్న వ్యక్తి పై పి.డి యాక్ట్ అమలు...!

**పిడి యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేసి బుధవారం రోజున నిందుతున్నీ చర్లపల్లి జైలుకి తరలించిన వేములవాడ టౌన్ సి.ఐ కరుణాకర్ .**



రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, ఫిబ్రవరి – 07 (అక్షరం న్యూస్):

వేములవాడ అర్బన్ మండలం తిప్పాపూర్ గ్రామానికి కుంటయ్య అనే వ్యక్తి గతంలో వామపక్ష తీవ్రవాద గ్రూపు జనశక్తి పార్టీలో పనిచేసి, ఆ తర్వాత లొంగిపోయి, భూ సమస్యలపై జోక్యం చేసుకుని, ఆస్తుల యజమానులను బెదిరించి, అమాయక ప్రజల బెదిరించి వారి నుంచి డబ్బు వసూలు చేసేవాడు. కుంటయ్య నేర కార్యకలాపాలను నిరోధించడానికి జిల్లా పరిధిలో భూ సంబంధించిన విషయాల్లో గతంలో 08 కేసులలో నిందుతునిగా ఉన్నప్పటికీ తన కార్యకలపలను మార్చుకొనప్పటకి కుంటయ్య మీద గతంలో వేములవాడ టౌన్ పోలీస్ వారు “రౌడీ షీట్” కూడా తెరవబడింది.అయిన కూడా కుంటయ్య నిరంతరం నేర కార్యకలాపాలను కొనసాగిస్తు ప్రజలను బయభ్రాంతులకు గురి చేస్తున్న కుంటయ్య మీద రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పి.డి యాక్ట్ అమలు చేయడానికి ఉత్తర్వులు ఇవ్వగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వేములవాడ టౌన్ సి.ఐ కరుణాకర్ కుంటయ్య కు పిడి యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేసి బుధవారం (07-02-2024) రోజున నిందుతున్నీ చర్లపల్లి కర్మాగారనికి తరలించడం జరిగింది.

# శిథిలావస్థలో కేసముద్రం స్టేషన్ గ్రంథాలయం...

**మరమ్మతులు చేపట్టాలని ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత...**

మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 7/అక్షరం న్యూస్:-ప్రజలకు విజ్ఞానాన్ని అందించాల్సిన గ్రంథాలయం గత పాలకుల నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరుకుందని గ్రంథాలయ అధికారి అభిషేక్ ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం నాడు కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎమ్మార్వో దామోదర్ కు గ్రంథాలయాన్ని మరమ్మత్తులు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అభిషేక్ మాట్లాడుతూ.. కేసముద్రం స్టేషను లో కొన్ని సంవత్సారాల క్రింతం తెరాల కృష్ణమూర్తి,తెరాల వెంకటయ్య లు 108 గజాల విస్తీర్ణంలో శ్రీ వివేకానంద గ్రంథాలయ కమిటీని ఏర్పాటు చేసి గ్రంథాలయ భవనాన్ని నిర్మించారని తెలిపారు.ఇట్టి భవనాన్ని వివేకానంద గ్రంథాలయ కమిటీ వారు జిల్లా గ్రంథాలయ సంస్థకు రిజిస్ట్రేషన్ చేయించలేక పోయారని తెలిపారు.దీంతో మరమ్మత్తులకు ప్రభుత్వం నిధులు కేటాయిం



చకపోవడంతో పాఠకులకు సరైన రీతిలో సేవలంది ంచలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు నిరుద్యోగులకు ఉపయోగపడాల్సిన విలువైన పుస్తకాలు వానకు తడుస్తూ చెదలు పడుతున్న దుస్థితి నెలకొందన్నారు. గ్రంథాలయం శిథిలావస్థకు చేరుకుందని అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదన్నారు.ఈ గ్రంథాలయం శిథిలావస్థకు చేరి పైకప్పు నుంచి వర్షపు నీరు వస్తుందని దీంతో విలువైన గ్రంథాలు,దిన వార్త పత్రికలు నీటిలో తడుస్తున్నాయని తెలిపారు.ఇరుకు గదుల్లో గ్రంథాలయం ఉండటంతో విలువైన పుస్తకాలను భద్రపరచడానికి స్థలం లేక పుస్తకాలు చిందరవందరగా ఉన్నాయని పేర్కొన్నారు.పురాతన కాలంనాటి విషయాలను భవిష్యత్తు తరాలకు అందించేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్న శిథిలావస్థకు చేరిన భవనంతో ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసముద్రం స్టేషన్లోని గ్రంథాలయం పై తమరైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మరమ్మతులు చేపట్టడానికి నిధులు మంజూరయ్యేలా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు వేడుకున్నారు.దీనికి ఎమ్మార్వో దామోదర్ సానుకూలంగా స్పందించినట్లు అభిషేక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, గ్రంథాలయ సహాయకుడు బాబా తదితరులు పాల్గొన్నారు...

## మండల స్థాయి జాతీయ సైన్సు దినోత్సవ పోటీలు



ఓదెల/ పెద్దపల్లి పిబ్రవరి 07(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పొత్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం జాతీయ సైన్సు దినోత్సవమును పురస్కరించుకుని మండల స్థాయి సైన్సు పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు పెయింటింగ్, కవితలు, పాటలు మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎన్ఓ ఓదెల వై రమేష్ జిల్లా పరిషత్ పాఠశాల కనగర్తి బి. సాంబయ్య సమక్షంలో ఈ పోటీలను నిర్వహించారు. ప్రతి కేటగిరి నుంచి ఒక్కొక్క విద్యార్థిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది -ఎంపికైన విద్యార్థుల వివరాలు1) పాటలు: అక్షిత కనగర్తి 2) కవితలు : ఐరా రోషన్- పొత్కపల్లి3) ఉపన్యాసం : అభిఘ్న మోడల్ స్కూల్4) పెయిటింగ్ : ఫాసియా తబస్సుమ్ పొత్కపల్లి ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు . వెంకటరమణ, .రఘుపతి, అమృత కిషోర్ . వంశీకృష్ణ, . రాంచంద్రం, శ్రీవిష్ణు మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి కి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు




హనుమకొండ, పరకాల, ఫిబ్రవరి 07, అక్షరం న్యూస్.

పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గెలిచినందుకు షిరిడి సాయిబాబా సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు పిఎసిఎస్ చైర్మన్ ఏనుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, జిల్లా నాయకులు రేవూరి జిలేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్, కార్యదర్శి అలువాల రవి తదితరులు .

## నవ సమాజం కోరుకుంటున్న నాయకుడు మోసెస్ అనంద్ కుమార్

**భూపాలపల్లి నియోజకవర్గం లోని అన్ని మండలాల పాస్టర్స్ ఏకగ్రీవ తీర్మానం**



ఉమ్మడి వరంగల్ జిల్లా /భూపాలపల్లి /అక్షరం న్యూస్ : భూపాలపల్లి (జయశంకర్ జిల్లా) కేంద్రంలోనీ రాంనగర్ వద్ద ఉన్న బేతానియ ప్రధాన మందిరం లో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు ఆహ్వానించగా ముఖ్య అతిథిగా సెయింట్ పాల్ స్కూల్ అధినేత,రాష్ట్ర ఎస్సి సెల్ కోఆర్డినేటర్,వరంగల్ పార్లమెంట్ అస్పరెంట్ ఎంపీ శ్రీ,మోసెస్ అనంద్ కుమార్ పాల్గొన్నారు,ఈ వేడుకను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు పాస్టర్ మనోహర్ మాట్లాడుతూ సమాజంలో ఎంతో మంది పేదలకు ఆర్థికపరంగా,విద్య పరంగా మరియు మందిరలకు గుడులకు ఎన్నో సేవలు అందిస్తూ ప్రజల మధ్యలో ఉంటు ప్రజా సేవకే అంకితం అయినా నవ సమాజ నాయకుడు మోసేస్ అనంద్ కుమార్ కు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ కేటాహించాలి అని జిల్లా పాస్టర్స్ తరుపున వారు డిమాండ్ చేసారు.వరంగల్ పార్లమెంట్ అస్పరెంట్ ఎంపీ అనంద్ కుమార్ గారు మాట్లాడుతూ క్రైస్తవులూ అందరూ కలిసి మెలిసి ఉండాలని,మన లక్ష్యం చేరే అంత వరకు కేంద్రంలో ఒత్తిడి తీసుకొని రావాలి అని వారు ఈ సందర్బంగా తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మార్టిన్ లూథర్, గడ్డం ప్రతాప్,జాన్ రమేష్,సాధనథం,ఏం. సుందర్, థమాస్,పి.ఇమాన్యుయల్, లాజరస్,అనంద్ కుమార్, మండల అధ్యక్షుల కమిటీ తదితరులు పాల్గొన్నారు....

## రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవి చేతుల మీదుగా ఉచిత హెల్మెట్స్ పంపిణీ చేసిన ఆర్ఎఫ్సిఎల్ కంపెనీ...



గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ ఫిబ్రవరి 7/ అక్షరం న్యూస్‌బీ

ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ వారు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా హెల్మెట్లు లేకుండా బైక్స్ నడుపుతున్న వాహనదారులకు ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవి ఎస్సై ఉదయ్ కిరణ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రవి వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ రోజులలో దాదాపుగా ప్రతి కుటుంబానికి ఒక ద్విచక్రవాహనం ఉన్నదని, ద్విచక్ర వాహనాల ప్రాముఖ్యత పెరిగి, రోజువారీ కార్యకలాపాల కోసం ద్విచక్ర వాహనాలను విరివిగా ఉపయోగిస్తున్నారు. కానీ హెల్మెట్ ధరించకపోవడం,ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వలన ప్రమాదాలు జరిగిన సందర్భాలలో మరణిస్తున్నారు అని తెలిపారు.చాలా ప్రమాదాలలో హెల్మెట్ ధరించకపోవడం వలన తలకు తీవ్ర గాయలయి చనిపోయారన్నారు. హెల్మెట్ ధరించినట్లయితే చిన్న చిన్న గాయాలతో బయటపడేవారు అన్నారు.మేము ట్రాఫిక్ నియమాలపై చాలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అయినప్పటికీ నిబంధనలను ఉల్లంఘించి ప్రమాదాలకు గురై చనిపోతున్నారన్నారు. కావున ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి మీ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యత తెలిసే విదంగా ప్రచారం చేస్తూ ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేసిన ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉదయ్ కిరణ్, ఆర్ ఎఫ్ సి ఎల్ సేఫ్టీ డిపార్ట్మెంట్ ప్రదీప్ ట్రాఫిక్ సిబ్బంది ఆర్ ఎఫ్ సి ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజి శాసన సభ్యులు బిరుదుకు కొవ్వతులతో గణ నివాళి



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 07(అక్షరం న్యూస్)

బుధవారం ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్ల ఇటీవల మరణించగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని కొవ్వతులు వెలిగించి ఘనంగా నివాళులర్పించిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యేగా , సీనియర్ నాయకుడుగా బిరుదు రాజమల్లు ప్రజలకు సేవ చేసారని , పీఏసీఎస్ ఛైర్మన్ గా రాజకీయాల్లోకి అడుగు పెట్టిన 1994లో పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలిచి పెద్దపల్లి ప్రాంత ప్రజలకు ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు స్థానిక నాయకులతో కలిసి కొవ్వొత్తుల వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కందుల సదాశివ , అశోక్ పటేల్ , మోహన్ కుమార్ , కుమారస్వామి, శివశంకర్ , కనకయ్య , చంద్రయ , మోహన్ రెడ్డి , రామ్ రెడ్డి , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## నయీమ్ నగర్ నాలా, బ్రిడ్జ్ పనులను ప్రారంభించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి..



హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :అభివృద్ధి పనుల్లో భాగంగా హన్మకొండ నయీమ్ నగర్ నాలా, బ్రిడ్జ్ పనులను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. నయీమ్ నగర్ నాలకు 70.58 లక్షల నిధులు, నయీమ్ నగర్ బ్రిడ్జ్ కి 15 కోట్ల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగింది.ఈ సంధర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏదయితే చెబుతుందో అది చేసి చూపిస్తుంది.కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుంది. బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఏ రోజు కూడా ప్రజల కష్ట నస్టాలను పాలుపంచుకోలేదు. అభివృద్ధిపై దృష్టి సారించలేదు.వారికి పర్సెంటెజ్ ల పై ఉన్న శ్రద్ద అభివృద్ధి పై లేదు. నాళాలు అక్రమణకు గురి కావడంతో వర్షా కాలంలో వరద భీభత్సం తో రెండు పర్యాయాలు హన్మకొండ నగరం మునిగిపోయింది.దీని వల్ల ప్రజ? ఆర్థికంగా దెబ్బతిని మానసికంగా క్రుంగి పోయారు. పర్యాయాలు హన్మకొండ నగరం మునిగిన కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారంలో ఉండి కూడా నయీమ్ నగర్ నాలకు బ్రిడ్జ్ కి శాశ్వత పరిష్కారం చూపలేదు. ఎన్నికల హామీలో నాయిని రాజేందర్ నగర ప్రజలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి దృస్టికి తెసుకెళ్ళి నాలా అభివృద్ధికి నయీమ్ బ్రిడ్జ్ కి నిధులు తీసుకు రావడం జరిగింది. వరంగల్ పశ్చిమ నగర అభివృద్ధికి కృషి చేస్తానాని అన్నారు. నగర అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ ఖాన్, కార్పొరేటర్లు, మున్సిపల్ డీ ఈ లు,ఏ ఈ లు,ప్రజలు పాల్గొన్నారు.

## లస్మన్నపల్లి ప్రత్యేక అధికారిని సన్మానించిన గ్రామస్తులు



కరీంనగర్/సైదాపూర్,ఫిబ్రవరి07(అక్షరం న్యూస్):గ్రామ సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది,బుధవారం లస్మన్నపల్లి గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారిగా నియమితులైన అర్ డబ్ల్యుఎస్ ఏఈ గిరీష్ బాబు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.గ్రామ సభల్లో పాల్గొన్న గ్రామ ప్రజలు గ్రామంలో పేరుకుపోయిన పలు సమస్యలను ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకురావడం జరిగిందని,ప్రభుత్వం నుండి గత అయిదు సంవత్సరాలలో ఎన్ని నిధులు వచ్చాయని, ఎంత ఖర్చుయిందని పూర్తి వివరాలు తెలియపరచాలని గ్రామ ప్రజలు ప్రత్యేక అధికారిని కార్యదర్శిని కోరారు.రోడ్డు పైన ఉన్న కరెంటు స్తంభాల ను తొలగించాలని విన్నవించారు.గ్రామపంచాయతీ ప్రభుత్వ పాఠశాలలో ఉండటం వలన విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని అక్కడి నుంచి తరలించాలని సూచించారు.రోడ్డు పక్కన ఉన్న బావులకు గోడ నిర్మాణం చేయాలన్నారు.మురికి కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయని వాటికి తగు మరమ్మతులు చేయాలన్నారు.ప్రత్యేక అధికారి గిరీష్ బాబు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తానని అన్నారు. అనంతరం ప్రత్యేక అధికారికి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీలక్ష్మి,అంగన్వాడి టీచర్ స్వరాజ్యం,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,ఆశా కార్యకర్త నిర్మల,గ్రామ పెద్దలు పల్సాని రామ్ రెడ్డి,కొట్టే వెంకటరెడ్డి,పెసరు కుమారస్వామి ముదిరాజ్, కొంపల్లి రాజిరెడ్డి,గుర్రాల మహేందర్ రెడ్డి,పాల్సాని అనిల్ రెడ్డి,జాల మహేందర్ రెడ్డి, రేగుల సమ్మయ్య ముదిరాజ్,కనకం తిరుపతి, రేగుల తిరుపతి ముదిరాజ్, మాతంగి వెంకటయ్య,రేగుల సురేష్ ముదిరాజ్,కుట్ల రవి,దాసరి మల్లయ్య,అందె వెంకటయ్య,పొడిశెట్టి రవీందర్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మోపా కేసముద్రం మండలధ్యక్షుడిగా నారబోయిన రమేష్ నియామకం...



మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 7/అక్షరం న్యూస్:-ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా ) విస్తీరంలో భాగంగా కేసముద్రం మండల నూతన కమిటీని నియమించినట్లు మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ బుధవారం నాడు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షుడిగా విలేజ్ కేసముద్రం గ్రామానికి చెందిన నారబోయిన రమేష్,ప్రధాన కార్యదర్శిగా దన్నసరి గ్రామానికి చెందిన కొండసురేష్ ను నియమించినట్లు వారు తెలిపారు.అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేవీ రమణ ముదిరాజ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజులకు సరైన రిజర్వేషన్ ఫలాలు అందడం లేదన్నారు.మేమెంతో మాకంత రిజర్వేషన్ వాట అనే నిదానంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.అనంతరం నూతన అద్యక్షుడు నారాబోయిన రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ..మాకు కేసముద్రం మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజు,జిల్లా అధ్యక్షులు దుండి శ్రీనివాస్, నియోజకవర్గం అధ్యక్షులు సింగని మహేష్ ముదిరాజ్,జిల్లా ప్రధాన కార్యదర్శి దుండి అశోక్ ముదిరాజ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ముదిరాజ్ యువత విద్య,ఉపాధి,సాధికారత కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## నేరాల నియంత్రణకు, సత్వరంగా కేసులను చేదించుటలో సీసీ కెమెరాలు కీలకం

**- రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్**



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-06(అక్షరం న్యూస్:** నేరాల నియంత్రణకు, సత్వరంగా కేసులను చేదించుటలో సీసీ కెమెరాలు కీలకం అని రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.బుధవారం ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో గ్రామ అంబేద్కర్ సంఘం,ట్రక్టర్ యూనియన్, గ్రామస్తులు కలసి ఏర్పటు చేసుకున్న 5 సీసీ కెమెరాల ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి గ్రామంలో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందన్నారు. దొంగతనం జరిగినా పరిస్థితిలో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పెట్టుకోవచ్చని ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. స్వచ్ఛందంగా చేరాలను ఏర్పాటు చేసుకున్నందుకు గ్రామస్తులను అభినందించారు ఈ కార్యక్రమంలో సిఐ సదన్ కుమార్, ఎస్సై శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పద్మ దుర్గప్రసాద్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నాగరాజు, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు నర్సయ్య , లింగం, రంజిత్, ప్రవీణ్, భూమయ్య, దుర్గయ్య, ఎల్లయ్య, సాయిప్రసాద్, ఎల్లం, నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి త్రోబల్ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థి

**- అభినందించిన ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి.**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 7, అక్షరం న్యూస్:** ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తుందని ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి అన్నారు.సుల్తానాబాద్ ఆల్ఫోర్స్ పాఠశాలలో చదువుతున్న పారువెల్లి వల్లి విశ్వనాథ్ త్రో బాల్ లో జాతీయస్థాయి పోటీలకు ఎంపికవ్వడం తో బుధవారం పాఠశాలలో విశ్వనాథను నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులుగా ఆల్ఫోర్స్ విద్యార్థులు ఎదుగుతున్నారని అన్నారు. జాతీయస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభను కనబరిచి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో విశ్వనాథ్ ప్రతిభ కనబరచడంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినంద నీయమని అన్నారు.కేవలం చదువులకే పరిమితం కాకుండా విద్యార్థులకు నిష్ణాతులైన శిక్షకులచే నిత్యం శిక్షణ ఇవ్వడంతో ప్రతిభ గల క్రీడాకారులు ఆల్ఫోర్స్ లో ఎదుగుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- ఆడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 07:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జనగామ జిల్లా ఆడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. మండలంలోని ఖిలాషాపురంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పంచాయితి కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. ప్రతి రోజు గ్రామాల్లో రోడ్లు శుభ్రం చేసి డ్రైనేజీల్లో పూడిక తీసి మురికి నీరు నిల్వలే కుండ చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై గుంతలు పడితే వాటినీ వెంటనే పూడ్చాలని, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ కార్యాలయాల్లో పేరుకుపోయిన పారిశుద్యాన్ని తొలగించాలన్నారు. ఆనంతరం గ్రామంలో పలు వీధులను, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి పారిశుధ్యం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డాక్టర్ దీపక్ కుమార్, తాజా మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, పంచాయితి కార్యదర్శి జ్యోతి, ఎంపీటీసీ ఆ ల్లిబిల్లి క్రిష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీ ప్యాట్ల మొదటి స్థాయి పరిశీలన క్షుణ్ణంగా చేపట్టాలి

**- వికారాబాద్ కు ఓటింగ్ యంత్రాలను పరిశీలించడానికి ఈసీఐఎల్ నుండి 12 మంది సాంకేతిక నిపుణులు బృందం.**

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించారు.**





**వికారాబాద్, ఫిబ్రవరి 7,( అక్షరం న్యూస్ ):** వికారాబాద్ పట్టణంలోని ఈవీఎం గిడ్డంగి, మార్కెట్ యార్డ్ లోని ఈవీఎం స్ట్రాంగ్ రూములను బుధవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈవీఎంల మొదటి విడత పరిశీలన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం 5వ తేదీ నుండి మొదలయ్యి ఈనెల 14 వరకు ఫస్ట్ లేవల్ చెకప్ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రాథమికంగా పరిశీలన జరిపేందుకు ఈసిఐఎల్ కు చెందిన 12 మంది సాంకేతిక నిపుణుల బృందం ఈవీఎంల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అతను కలెక్టర్ లింగ్య నాయక్ ఆర్డీవో విజయ కుమారి పాల్గొన్నారు.

# ఆర్.జి 1 ఏరియా జి.డి.కే 2 ఇంక్లైన్ గనిలో "మల్టి డిపార్ట్ మెంటల్" సమావేశం

**- ఆర్.జి.1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 7/అక్షరం న్యూస్:** ఆర్జీ-1 ఏరియా జి.డి.కే 2 ఇంక్లైన్ లో బుధవారం మన సంస్థ,మన గని,మన బాధ్యతలను వివరించే"మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశం"నిర్వహించారు. ఈ సమావేశంకు ముఖ్య అతిదిగా ఆర్.జి.1 ఏరియా జియం చింతల శ్రీనివాస్ హాజరై ఈ సమావేశాన్ని ప్రారంభించారు.ఇట్టి సమావేశం కమిటి అధికారులచే అన్ని షిఫ్టుల సూపర్ వైజర్లకు,ఉద్యోగులకు అవగాహానా కల్పించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సింగరేణి సంస్థ (ఛైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్) ఎన్.బలరాం ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని గనుల పై"మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశం"నిర్వహించుకోవటం జరుగుతుందని అన్నారు.ఇందులో భాగంగా ఆర్.జి.1 ఏరియా సంస్థ పురోభివృద్ధికి సాధించవలసిన అంశాల గురించి తెలియజేస్తూ మన సంస్థ,మన గని,మన భాధ్యతలను వివరించే ఇట్టి మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశం నిర్వహిచడం ద్వార తమ వంతుగా ప్రతి ఒక్కరు వివిధ సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అంకితభావం,సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పదకతలు పెంచుటకు సంస్థనుముందుకు తిసుకుపోదాం అనే నినాదంతో కంపెని వ్యాప్తంగా ఇట్టి సమావేశాలను నిర్వహించుకోవటం జరుగుతుందని అన్నారు. ప్రధానంగా ప్రతి ఒక్కరు అంకితబావం, సమిష్టి కృషితో నాణ్యతతో,రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి,ఉత్పాదకతను ప్రణాళికల ద్వార సాధిస్తే సంస్థ లాభాల భాటలో పయనిస్తుందని తెలిపారు. సంస్థ పురోభివృద్ధిలో దూసుకపోయినపుడు సంక్షేమాభివృద్ది కూడా సాధ్యపడుతుందని తెలిపారు. భూగర్బ గనులలో యంత్రాల వినియోగ సమయం పెంపొందించినప్పుడే కంపెనీకి వ్యయం తగ్గి లాభాలు చేకూరుతాయని సూచించారు.ప్రస్తుతం ఉత్పాదకత వ్యయం కన్నా ఉత్పత్తి వ్యయం ఎక్కువగా ఉన్నందునా యంత్రాలను సరైన సమయం వినియోగించి ఉత్పత్తి శాతం పెంచుకోవాలని సూచించారు.తదనతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి లోని గనులు వాటి పని తీరు గురించి వివరించడం జరిగినది.ఉత్పత్తి ఉత్పాదకత,బొగ్గు రవాణా,ఓవర్ బర్డెన్ తరలింపు,నెలల వారిగా నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాదించుటకు ప్రణాళికల గురించి వివరించారు.ఈ ఆర్థిక సంవత్సరం ఆర్ జి 1 ఏరియాకు నిర్ధేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల గురించి వివరించారు. కంపెని చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, రాబోయే రోజులలో కంపెని చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలు తదితర విషయాలు అధికార ప్రతినిది వివరించారు. బొగ్గు నాణ్యత ప్రమాణాలు మెరుగు పరుచుటకు చేపట్ట వలసిన ప్రాణాళికలు, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ప్రమాద రహిత సింగరేణిగా "జీరో హార్మ్" సంస్థగా రక్షాణ సూత్రాలు పాటించాలని, ఎలక్ట్రికల్ ప్రమాదాలు జరగకుండా ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటి అధికారులు ఎస్.ఓ.టు జిఎం రాం మోహన్, ఏరియా ఇంజనీరు రాంమూర్తి, ఏజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ, ఏజీ.ఎం ఐ.ఈ.డి ఆంజనేయులు, డి.జిఎం క్వాలిటి అమరెంధర్ రెడ్డి, మేనేజర్ రామ స్వామి, జే.తిరుపతి, సేఫ్టి అధికారి వెంకటేశ్వర్లు, ఏఐటీయుసి ఫిట్ సెక్రటరి రామ స్వామి, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ క్రాంతి, ఇంజనీరు రాజన్న అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గోన్నారు.

# బాధితులకు భరోసా కల్పించడమే ప్రజా దివాస్

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





**రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/ఫిబ్రవరి-06(అక్షరం న్యూస్):** సమస్యలను పరిష్కరించి బాధితులకు భరోసా కల్పించడం కోసమే ప్రజా దివాస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అన్నారు ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ప్రజా దివాస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరయ్యారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఆయన వారి పూర్తి వివరాలు తెలుసుకున్నారు భూ వివాదాలు, వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలను భార్యాభర్తల సమస్యలపై అధిక శాతం ఫిర్యాదులు వచ్చాయని ఆయా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బాధితులకు భరోసా కల్పించారు. బాధితులు ఇచ్చే ఫిర్యాదు పై ఖచ్చితంగా సకాలంలో స్పందించి విచారణలో వచ్చే వాస్తవాలకు అనుగుణంగా వారికి సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల ఆశ, భయం రెండు అంశాల మీద సైబర్ నేరస్తులు సైబర్ నేరాలు చేస్తున్నారని సైబర్ నేరగాళ్లు రోజురోజుకు పెరుగుతున్న టెక్నాలజీని ఆసరాగా తీసుకొని అమాయక ప్రజలను అధిక వడ్డీ ఆశా చూపెట్టి పెట్టిన పెట్టుబడి కంటే అధిక డబ్బులు వస్తాయని మోసం చేస్తున్నారని ఇలాంటి ఆన్లైన్ యాప్ లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని తెలిపారు. అలాగనే గ్రామాలలో వాణిజ్య వ్యాపార సముదాయాలలో ప్రధాన కూడలి వద్ద, గృహాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాల ద్వారా నేరస్తులను సులువుగా గుర్తించవచ్చని ఎలాంటి దొంగతనాలకు పాల్పడకుండా నేరస్తులను కట్టడి చేయవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఎస్పి ఉదయ్ కుమార్ సిఐ సదన్ కుమార్ ఎస్సై శేఖర్ రెడ్డి వివిధ గ్రామాల సంబంధించిన బాధితులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకో..





**బీఆర్ఎస్ ను ప్రజలు ఎప్పుడో పాతవేశారు..**

**రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వం..**

**ఖమ్మంజిల్లా తల్లాడలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం..**

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్):** బాల్క సుమన్ నోరు అదుపులోని పెట్టుకొని మాట్లాడు.. నోటికి ఏది వస్తే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోం.. మిమ్మల్ని ప్రజలు ఎప్పుడో ప్రజాక్షేత్రం నుంచి తిరస్కరించారు.. అవాకులు, చవాకులు పేలితే తగిన మూల్యం చెల్లించక తప్పదని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఖమ్మం జిల్లా తల్లాడలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాయల రాముతో పాటు సీనియర్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, అడపా అనిల్ చౌదరి మాట్లాడుతూ కేసిఆర్ దగ్గర కాపలా కుక్కలాగా ఉండే నువ్వు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించమన్నారు. నిన్ను, మీ పార్టీని రాష్ట్ర ప్రజలు ఎప్పుడో తిరస్కరించారని, అయినా కూడా సిగ్గు లేకుండా మరలా పిచ్చి వాగుడు వాగితే గ్రామాల్లో కూడా తిరగనియ్యమని ఘాటుగా హెచ్చరించారు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తొలుత కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి నాయకులు ర్యాలీగా బయలుదేరి బాల్క సుమన్ దిష్టిబొమ్మను రింగ్ రోడ్ సెంటర్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా హెూరెత్తిన నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రి నరసింహారావు, తాళ్ల జోసెఫ్, తూము వెంకటనారాయణ, పొన్నం కృష్ణయ్య, మొక్క బసవయ్య, నున్నా రామారావు, రావుల గోపి గౌడ్, వేముల కోటేశ్వరరావు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ పాషా, నాగరాజు, గొడ్ల నరసింహారావు, కళ్యాణం శ్రీనివాసరావు, పోరంకి పోశంరాజు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రభుత్వ విప్ ఆదిని కలిసిన సందేశ్ మీడియా హౌస్ ఎండి..

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 07 (అక్షరం న్యూస్):** సందేశ్ మీడియా హౌస్ ప్రవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కుంట అనిల్ కుమార్ బుధవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి పూల బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు . అది నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అయన ఆకాంక్షించారు. వీరి వెంట నాయకులు పులి రాంబాబు గౌడ్,పీర్ మహమ్మద్, తాటికొండ పవన్ కుమార్, ఎర్ర శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## అవార్డు గ్రహీతను సన్మానించిన భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్:** ఉత్తమ విలేకరి అవార్డు అందుకున్న సీనియర్ పాత్రికేయుడు జబ్బర్ ఖాన్ ను భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి బుధవారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపి పూలమాల, శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. గత 30 సంవత్సరాల పత్రిక రంగ ప్రయాణంలో విశిష్ట సేవలందించి నిజాన్ని నిర్భయంగా తన కలం తో గళం వినిపించిన సీనియర్ పాత్రికేయులు జబ్బర్ ఖాన్ అని ,రాష్ట్ర స్థాయి ఉత్తమ విలేకరి అవార్డు అందుకోవడం గర్వ కారణమని, ఇంకా ఇలాంటి అవార్డులు ఎన్నో వరించాలని స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా కోశాధికారి ఎస్కే షరీఫ్, బైరి శంకర్, వెంగళ రాములు పాల్గొన్నారు.

## గ్రామ ప్రత్యేక అధికారి, విద్యుత్ శాఖ ఏఈ రాజేష్‌ను సన్మానించిన... తాజా మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామ ప్రత్యేక అధికారిగా ఎంపికైన తల్లాడ విద్యుత్ శాఖ ఏఈ రాజేష్ ను ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు సన్మానించారు. బుధవారం గ్రామపంచాయతీలో ఆయనను శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా కిరణ్ బాబు మాట్లాడుతూ తల్లాడ జడ్పిటిసి దిరిశాల ప్రమీల నిధుల నుండి రెండు కల్వర్టులకు 1.60 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. నిధులతో గ్రామంలో కల్వర్టుల నిర్మాణం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ నిధులు మంజూరు చేసిన జడ్పిటిసికి గ్రామప్రజలు, అధికారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఉషారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయపూడి కృష్ణారావు, గ్రామ పెద్దలు వేల్పుల రామయ్య, ఆశా కార్యకర్త సునీత, అంగన్వాడీ కార్యకర్త ప్రమీల, గ్రామ దీపిక అరుణప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## జేసిఐ మంచిర్యాల అధ్యక్షుడిగా బ్రైటర్ మైండ్స్ శిక్షకుడు వెంకటేష్ నియామకం



**మంచిర్యాలబ్యూరో,ఫిబ్రవరి7,(అక్షరం న్యూస్):** జూనియర్ ఛాంబర్ ఇంటర్ నేషనల్ మంచిర్యాల 3వ ఇంస్టాలేషన్ ప్రోగ్రాం రాష్ట్ర స్థాయి విశిష్ట ప్రతిభ అవార్డ్స్ 2024 యొక్క సెమినార్ ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించారు.ఆ కార్యక్రమంలో ముందుగా జేసీఐ మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షుడిగా జేసీ డాక్టర్ వెంకటేష్ పాలకుల ఎన్నుకున్నారు.కాగా గత ఏడాదిలో అధ్యక్షులుగా ఉన్న జేసీ రాజు అరుమూళ్ళ చేతుల మీదుగా జేసిఐ ఇండియా కాలర్,గ్యావెల్ తో బాధ్యతలను ఆరోజు వెంకటేష్ కు అప్పగించారు.ఆ కార్యక్రమంలో జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ జోన్ ప్రెసిడెంట్ గోవింద్ కనకని,జోన్ జెడ్ విపి ఆయుష్ సరోగి,జేసీ గెస్ట్ అఫ్ హానర్ గా కంపటి అనిల్ కుమార్,మంచిర్యాల ఆర్టీవో వివేకానంద రెడ్డి,జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కె.వెంకట రమణ పాల్గొన్నారు.ఆ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ..జేసిఐ సంస్థ నాణ్యతకు,నాయకత్వానికి ఎంతో మంది వ్యాపార వేత్తలను తయారు చేయడంతో పాటు,ట్రైనర్స్ ను,స్పీకర్లను తయారు చేసే అతి పెద్ద సంస్థ జేసీఐ అని అన్నారు.యువత సమయాన్ని వృధా చేయకుండా సరైన శిక్షణ నైపుణ్యాలు నేర్చుకుని ఉన్నతమైన స్థానం కేఉ చేరుకొని నలుగురికి సహాయపడే విధంగా అభివృద్ధిలో ముందుకు సాగాలని తెలిపారు.

## బిరుదు రాజమల్లు మరణం తీరని లోటు.

**- మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 7, అక్షరం న్యూస్:** మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఆకస్మిక మరణం తీరని లోటని మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్ అన్నారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో బిరుదు రాజమల్లు చిత్రపటానికి నివాళులు అర్పించి, ర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఐల రమేష్ ఉద్వేగానికి లోనై బిరుదు రాజమల్లు మరణం పట్ల కంటతడి పెట్టుకున్నారు.. తనకు రాజకీయ భిక్ష పెట్టింది బిరుదు రాజమల్లని, బడుగు బలహీన వర్గాల నాయకునిగా అందరికీ అండగా ఉంటూ ఎంతోమందిని రాజకీయ నాయకులుగా తయారుచేసి తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు.

బిరుదు రాజమల్లు కారోబార్ నుండి ఎమ్మెల్యే స్థాయి వరకు స్వ శక్తి తో ఎదిగి ఏంతో మందికు స్ఫూర్తి దాయకంగా నిలిచారని, రాజకీయ రంగంలో అన్ని వర్గాలకు అండగా ఉంటూ అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న నాయకుడని ప్రశంసించారు.బీ.సీ సామాజిక వర్గానికి చెందిన బిరుదు రాజమల్లు సౌమ్యునిగా%ష్ట్ర% పేరుపొంది క్రియాశీల రాజకీయాలలో చెరుగని ముద్ర వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్, రాజేంద్రప్రసాద్,మల్లేశం,కొలిపాక రవీందర్, శ్రీనివాస్, తిరు పతి, ఎనగందుల ఎల్లయ్య, సామల రాజేంద్రప్రసాద్ న్యాతరి శ్రీనివాస్, బూడిద స్వామి,అనిల్,రాజు, వెంకన్న మహేందర్, ప్రవీణ్ , పూర్ణచందర్ రమేష్ శ్రీనివాస్ జాన్వి శ్రీనివాస్, వెంకటేష్, ప్రభాకర్ వేణు ఎలిగేటి రమేష్, బాలసాని శ్రీనివాస్, సతీష్, పిట్టల సంపత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహార లేమికి సిరి పోషణ ఉపయోగం





**- "సిరి పోషణ" పైలట్ ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమంలో : రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ**

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-06(అక్షరం న్యూస్):** పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టిన "సిరి పోషణ" కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుందనీ రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. బుధవారం ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామంలో 6 సంవత్సరాల లోపు విద్యార్థులు, బాలింతలు, గర్భిణులకు ఫిబ్రవరి మాసంలో వారానికి ఒకసారి రాగి లడ్డులు, రాగి జావ, మొలకెత్తిన విత్తనాలు, మల్టీ మిల్లెట్ లడ్డు పంపిణీ చేపట్టేందుకు ఉద్దేశించిన "సిరి పోషణ" పైలట్ ప్రాజెక్టు కార్యక్రమాన్ని కలెక్టర్ అనురాగ్ జయంతి తో కలిసి రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీమతి వాకాటి కరుణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....ఆరోగ్య రంగంలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నప్పటికీ పోషకాహారం లోపంతో మహిళలు, పిల్లలు బాధపడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో 40 శాతం మహిళలు ఎనీమియా తో బాధపడుతున్నారన్నారు. 30 శాతం పిల్లలలో వయసుకు తగిన బరువు, ఎత్తు లేదన్నారు. మహిళలు తమ గురించి, తమ ఆరోగ్యం గురించి కంటే తమ కుటుంబ సభ్యుల గురించి ఎక్కువగా ఆలోచిస్తారని చెప్పారు. "సిరి పోషణ" పైలట్ ప్రాజెక్టు ద్వారా గర్భిణులు ,బాలింతలు, ఆరేళ్లలోపు పిల్లలకు వారానికి ఒకసారి రాగి లడ్డులు, రాగి జావ, మొలకెత్తిన విత్తనాలు, మల్టీ మిల్లెట్ లడ్డు అందించడం ద్వారా పోషకాహార లోపం అనే నెగటివ్ ఫ్యాక్టర్ పాజిటివ్ గా మార్చి తద్వారా వారికి పోషకాహార లోపంతో వచ్చే వ్యాధులను దూరంగా ఉంచవచ్చునన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మిల్లెట్ ల ప్రాధాన్యత అవగాహన పై పెరుగుతుందన్నారు.అనంతరం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి మాట్లాడుతూ... పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీలు తమ సమీపంలోని అంగడి అంగన్వాడి కేంద్రాలకు తప్పనిసరిగా వెళ్లి అక్కడ అందించే సంతులిత ఆహారాన్ని తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ... పోషకారా లోపం వల్ల పిల్లల్లో ఫ్యూచర్ గ్రోత్ ఆశించిన మేర ఉండదన్నారు. ప్రభుత్వం పోషకాహారం అందజేస్తున్నప్పటికీ ఇప్పటికీ ఇంకా జిల్లాలో ఎనీమియా సమస్యలతో బాధపడుతున్న మహిళలు, అలాగే ఎదుగుదల లోపంతో బాధపడుతున్న పిల్లలు ఉన్నారన్నారు. దీనిని అధిగమించడానికి సిరిపోషణ్ అనే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు ఫిబ్రవరి మాసంలో జిల్లాలోని 587 అంగన్వాడీ కేంద్రాలలోని 41 వేల మంది గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు చిన్నారులకు రాగి లడ్డూలను వారానికి ఒకసారి అందజేస్తామన్నారు. అందరి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేసి జిల్లాను పోషకాహార రహిత లోప జిల్లా గా చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న జరుగు పారిశ్రామిక సమ్మె...





**- గ్రామీణ బంద్ నుజయప్రదం చేయండి..**

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్):** కేంద్ర రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నివసిస్తూ నాలుగు లేబర్ కోడ్స్ మరియు విద్యుత్ బిల్లు రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలు వాటాలు అమ్మడం ప్రైవేట్ పరాం చేయడం ఆపాలని కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మిట్ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం శాఖలో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్ని భర్తీ చేయాలనే డిమాండ్స్ తో దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు మరియు రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐ ఎఫ్ టి యు)ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం తల్లాడ స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో కార్మిక సంఘాల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ అసంఘటి తరంగంలో కార్మికులను యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీమును ప్రవేశ పెట్టాలని. అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజనం ఐకెపి ఫీల్డ్ అసిస్టెంట్ కస్తూరిబా ఎన్నారై స్కీం వర్కర్లకు చట్టపరమైన కనీస వేతనం చెల్లించాలని. వారిని ప్రభుత్వం ఉద్యోగుల గుర్తించాలని. దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16 జరిగే సమ్మె లో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతుల నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ రాజధాని లో రైతులు పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకున్న హామీని ఇంతవరకు నెరవేర్చకుండా బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిరంకుశంగా వ్యవహరిస్తున్నాడని మాయ మాటలతో మళ్ళీ అధికారంలోకి రావాలని ఉద్దేశంతో ప్రజల్ని మోసగించడానికి మరొకసారి ప్రయత్నం చేస్తున్నారని దీనిని ప్రజలు రైతులు అర్థం చేసుకొని బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. నోట్లు రద్దు జిఎస్టి అధిక ధరలు సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు కల్పించకపోవడం రైతులకు గిట్టుబాటు ధర కనిపించకపోవడం కేంద్ర ప్రభుత్వం యొక్క కార్మిక కర్షిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగే సమ్మె భారత్ బందులో కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అయినల రామలింగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే లాల్మియా, సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కొండ వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ మండల నాయకులు నల్లమోతు మోహన్ రావు, చల్లా నాగేశ్వరరావు, గొర్రెలు మేకలు పెంపకం దారుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు రాచపోయిన సైదులు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం అంచున లీకేజ్ గుంతలు..





**- పట్టించుకోని అధికారులు..**

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో గ్రామపంచాయతీ అధికారులు సిబ్బందితో తీయించిన లీకేజీ గుంతలు అసంపూర్తిగా ఉన్నాయి. ఆ గుంతలు తీసి సుమారు 10 రోజులు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు పూడ్చలేదు. ముఖ్యంగా అక్కడ పాఠశాల ఉండడంతోఆ రోడ్డులో విద్యార్థులు, చిన్నారులు నిత్యం తిరుగుతుంటారు. అయినా కూడా స్థానిక అధికారులు ఆ గుంతలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందే గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు..





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 07 (అక్షరం న్యూస్):** బాల్క సుమన్ నీ స్థాయిని మించి మాట్లాడుతున్నావు, దొరల గడిల్లో బానిసవైన నీవు సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సంగ స్వామి యాదవ్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డిపై చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం కాంగ్రెస్ పార్టీ వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘ స్వామి యాదవ్ మాట్లాడుతూ సుమన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఉద్యమం పేరిట అమాయక విద్యార్థులను బలి తీసుకున్న సుమన్ కు కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదని, తెలంగాణను లూటీ చేసే క్రమంలో ప్రాజెక్టుల పేరిట రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసింది మీ బి.ఆర్.ఎస్ పార్టీ కదా అని ప్రశ్నించాడు. దగా పడిన తెలంగాణను పునర్నిర్మాణం చేయాలనే ఉద్దేశ్యంతోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టిన మాట వాస్తవం కాదా అని అన్నారు. ఇప్పటికైనా సుమన్ ముందు నీవు గడిలా పాలనను వీడి ప్రజాపాలనలోకి రా అప్పుడే నీకు జ్ఞానోదయమవుతుం దని హితవు పలికాడు. కబర్దార్ బాల్క సుమన్ కాంగ్రెస్ పార్టీని గాని, సీఎం రేవంత్ రెడ్డిని గాని విమర్శిస్తే ఊరుకునేది లేదు ఎక్కడికక్కడ ఉరికించి కొడతాం జాగ్రత్త అంటూ హెచ్చరించాడు. ఇక మరోవైపు కాంగ్రెస్ పార్టీ గురించి కానీ సీఎం రేవంత్ రెడ్డి గురించి గానీ కనీస అవగాహన లేని వ్యక్తులు రేవంత్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్నారని, గడిలా పాలనను ప్రజా పాలనగా మార్చినందుకా దిష్టిబొమ్మ దగ్ధం...? బి.ఆర్.ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీష్ రావుల అవినీతి, అక్రమాలను బయటపెడుతున్నందుకా దిష్టిబొమ్మ దగ్ధం అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పాటై కనీసం రెండు నెలలు కూడా కాలేదు అప్పుడే ఆరోపణలు చేస్తున్నారని, ఇవేనా మీకున్న నైతిక విలువలని, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అండగా నిలిచి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వండి అంటూ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్,సీనియర్ నాయకులు కూరగాయల కొమరయ్య, తూ%శీ% మధు, చిలుక రమేష్, నాగుల రాము గౌడ్, పాత సత్యలక్ష్మి,పీర్ మహమ్మద్, సోయినేని కరుణాకర్, వస్తాదు కృష్ణ, లింగంపల్లి కిరణ్, ఎర్ర శ్రావణ్ , మహాదేవుని అంజయ్య,విజయ్, రాజు, వనపర్తి శంకర్, షేక్ ఫిరోజ్, తౌట్ సాయి నక్క సాయి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు


**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ప్రభుత్వ వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి**
**ఆడపిల్లలు అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నారు**
**మాతా శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి - 07 అక్షరం న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటి కాన్పు సాధారణ ప్రసవాలు పెరిగే దిశగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని, సాధారణ ప్రసవం వల్ల కలిగే లాభాలను గర్భిణీ స్త్రీలకు వివరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వైద్యాధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలోని మాతా శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించిన కలెక్టర్ రోగులకు అందుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా మంచి వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగే దిశగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని, మొదటి కాన్పు సాదరణ ప్రసవం అయ్యేలా అవసరమైన వ్యాయామాలు గర్భిణీ స్త్రీలతో చేయించాలని, సాధారణ ప్రసవం వల్ల కలిగే లాభాలను వారికి విస్తృతంగా వివరించి, సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించేలా చూడాలన్నారు. ఆసుపత్రి తనిఖీ చేస్తున్న సమయంలో పెద్దపల్లి మండలం చిన్న బొంకూరుకు చెందిన బాలసాని లావణ్య, సంపత్ దంపతులకు రెండవ కాన్పులో కవలలు ఆడపిల్లలు జన్మించారని తెలిసి, వారిని కలిసి నేటి సమాజంలో ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఈ కవల పిల్లలు భవిష్యత్తులో పెద్ద ఎత్తున రాణించి ఎదుగుతారని కలెక్టర్ దీవించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి..


**- ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేత.**
**- సానుకూలంగా స్పందించి విద్యారంగ సమస్యల పరిష్కారం కృషి చేస్తానని హామీ.**
**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 07 (అక్షరం న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ )రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజున వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలు బడ్జెట్లో విద్యారంగానికి తగిన నిధులు కేటాయించాలని వేములవాడ ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా మరియు వేములవాడ నియోజకవర్గంలో నెలకొన్న విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తప్పకుండా తన వంతు కృషి చేస్తారని హామీ ఇచ్చారని తెలిపారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించకుండా విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని తద్వారా ఇప్పటివరకు పెండింగ్లో స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ ఛార్జీలు రావడం లేదని సంక్షేమ హాస్టల్లో గురుకులాలు కేజీబీవీలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని తెలిపారు నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విద్యా రంగంపై దృష్టి సారించి బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు తగ్గకుండా కేటాయించాలని పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ , అద్దె భవనాలు నడుస్తున్న హాస్టల్స్ గురుకులాలు కేజీబీవీలకు సొంత భవనాలు నిర్మించాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్ కుమార్, జిల్లా నాయకులు పెండేల ఆదిత్య, చిర్ర వేణు, నీలం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఈరోజు స్కూళ్లు, కాలేజీలకు సెలవు..






**- షబ్-ఎ-మెరాజ్ పండుగ. ఈ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 07 (అక్షరం న్యూస్):** తెలంగాణలో స్కూళ్లు, కాలేజీలకు సెలవులు. వీరితో పాటు ఉద్యోగులకు కూడా సెలవులను ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. ఈరోజు షబ్-ఎ-మెరాజ్ పండుగ. ఇది ముస్లింలు జరుపుకునే పండుగ. ఈ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఇక, తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన సెలవుల క్యాలెండర్లో ఫిబ్రవరి 8వ తేదీని షబ్-ఎ-మెరాజ్కు ఆప్షనల్ హాలిడేగా ప్రకటించడం జరిగింది. అయితే, ఈ ఫిబ్రవరి 8న సాధారణ సెలవుగా కాకుండా ఆప్షనల్ హాలిడేగా పేర్కొంది. ఇక, తాజాగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరి 8న సాధారణ సెలవుగా మార్చి పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. దీంతో విద్యార్థులకు, ఉద్యోగులకు సెలవు ప్రకటించింది. ఫిబ్రవరి 8 షబ్-ఎ-మెరాజ్ (%హుష్టుఎ వ-వీవతీుయ%) పండుగ. ఈ పండుగ రోజును ముస్లింలు ఎంతో పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఆ రోజు మసీదులను దీపాలతో ఎంతో అందంగా ముస్తాబు చేస్తారు.

ఫిబ్రవరి 8వ తేదీ తర్వాత సాధారణ సెలవులు లేవు : హిందువులు శివరాత్రి పండుగ సందర్భంగా రాత్రంతా ఏ విధంగా అయితే జాగారం చేసి దేవుని ప్రార్థిస్తారో, అదే విధంగా ఫిబ్రవరి 8న ముస్లింలు కూడా రాత్రంతా జాగారం చేస్తారు. అంతేకాదు ఆ రాత్రంతా వారు ప్రార్థనలు చేస్తూ ఉండిపోతారు. ఇక, ఈ షబ్-ఎ-మెరాజ్ పండగ రోజున ఇస్రా, మేరాజ్ల కథను మసీదుల్లో ఉండే వారందరికీ వివరిస్తుంటారు.

ముస్లింలకు ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ పండుగ రోజున తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సెలవుగా ప్రకటించడంతో ముస్లిలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక (ఫిబ్రవరి 8న) తెలంగాణ ప్రభుత్వం సాధారణ సెలవు దినంగా ప్రకటించడంతో ఆ రోజున ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు మూత పడనున్నాయి. ఇకపోతే ఫిబ్రవరి 8వ తేదీ తర్వాత ఈ నెలలో సాధారణ సెలవులు అస్సలు లేవు. ఇక, వచ్చే నెల అంటే మార్చి నెలలోనే సాధారణ సెలవులు ఉన్నాయి. మార్చి 8న మహా శివరాత్రి సందర్భంగా సెలవు ఉంటుంది. మార్చి 25న హోలీ పండగ, మార్చి 29వ తేదీన గుడ్ ఫ్రైడే సందర్భంగా సెలవులు ఉండనున్నాయి.

# మాజీ ఎంఎల్ఎ బాల్కసుమన్ దిష్టి బొమ్మను దగ్ధం



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్):** కొనిజర్ల మండల కేంద్రమైన పెద్ద మునగాల గ్రామంలో బీఆర్ఎస్ చెన్నూర్ మాజీ ఎంఎల్ఎ బాల్కసుమన్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. మండల కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా మాజీ గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేశారని, బాల్క సుమన్ కెసిఆర్ కాళ్ల దగ్గర చెప్పులు మోసే ఓ పనికిమాలిన కుక్క అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి కాదు బిడ్డ నీది అని అన్నారు. బాల్క సుమన్ ముఖ్యమంత్రికి వెంటనే క్షమాపణ చెప్పకపోతే తెలంగాణలో ఉరికిచ్చి.. ఉరికిచ్చి.. కొడతాం అని తెలిపారు. తెలంగాణ సంపదను అంతా దోచుకుని ఫామ్ హౌస్ లోని నేలమాలిగల్లో దాచి పెట్టిన కేసీఆర్ భరతం త్వరలోనే పడతాం బిడ్డ అని తెలిపారు. అరె ఓ రండ బాల్క సుమన్ మా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కను సైగా చేస్తే చాలు నిన్ను పాతాళానికి తొక్కడం ఖాయం అన్నారు. నువ్వు కేసీఆర్, కేటీఆర్ సంకనాకి ఎన్ని కుంభకోణాలు చేశావో అన్ని బయటపెడతాం రా దొంగ అని తెలిపారు. త్వరలోనే తెలంగాణాలో నువ్వు ఎక్కడ తిరిగిన అడ్డుకుంటామన్నారు. కెసిఆర్ చెప్పులు మోసే కుక్క, నువ్వు చూపించిన చెప్పు తోటే నిన్ను కొడతంరా లుచ్చా.. బద్మాష్.. ఖబర్దార్.. అని హెచ్చరించారు. వెంటనే మా నాయకుడు రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. ఇప్పటి కైనా నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడు లేదంటే నిన్ను రాష్టంలో ఎక్కడ నిన్ను తిరగనియ్యం అని అన్నారు.

# భారత యాదవ సమితి జిల్లా ఉపాధ్యక్షుడుగా సంగ రవి

**- జిల్లా యూత్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ ఎన్నిక**

**మంచిర్యాలబ్యూరో,ఫిబ్రవరి7,(అక్షరం న్యూస్):** భారత యాదవ సమితి మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా సంగరవి(రామకృష్ణాపూర్) యాదవ్,జిల్లా యూత్ ప్రెసిడెంట్ గా ఎల్పుల అనిల్ కుమార్ యాదవ్ లు ఎన్నికయ్యారు.ఆ క్రమంలో చూస్తే..మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో యాదవ సంగం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నగేష్ యాదవ్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్,జిల్లా అధ్యక్షులు గొర్ర తిరుపతి యాదవ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందినేని సతీష్ యాదవ్,జిల్లా గౌరవ అధ్యక్షులు ఎలవేణి గంగన్న యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు చెలకల మల్లేష్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్కె రవికిరణ్ యాదవ్,జిల్లా సలహాదారులు గెల్లు రవీందర్ యాదవ్ సమక్షంలో మంగళవారం జరిగిన సమావేశంలో మంచిర్యాల జిల్లా కమిటిని ఎన్నుకున్నారు.ఆ కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులుగాసంగ రవి యాదవ్,జిల్లా యూత్ అధ్యక్షులు ఎల్పుల అనిల్ కుమార్ యాదవ్,లకు నియామక పత్రం అందించారు.ఆ సందర్భంగా భారత యాదవ సమితి - బి వై ఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలో అనేక కార్యక్రమలు నిర్వహిస్తామని,జిల్లాలోని మండల, గ్రామ కమిటీలు వేయడంతోపాటు ఆ సంఘం బలోపేతం చేయడానికి కృషి చేస్తామని నూతన కమిటీ పేర్కొంది.



## రేపు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సమావేశం

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఫిబ్రవరి 7:** రేపు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించినట్లు అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తప్పెట్ల వీరన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పెద్దలు రాష్ట్ర పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మిద్దెపాక ఎల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు తప్పెట్ల వీరన్న, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ హాజరవుతారని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా కమిటీ మెంబర్లు తప్పక హాజరు కాగలరని తెలిపారు. ఈ సమావేశం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఓసి క్లబ్ ఉదయం 11 గంటలకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు దళితరత్న కామ సంజీవరావు అధ్యక్షత వహిస్తారని ఇట్లు,,, నీరుడు సామేలు జిల్లా ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్. ఈ కార్యక్రమం అనంతరం,, దళిత రత్న అవార్డు గ్రహీత,, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ మందుల కృష్ణమూర్తి గారిని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన బోజనము అందించాలి

**- బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ఎండి. నవాజ్**





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-06(అక్షరం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యమైనది అందించాలని ముస్తాబాద్ బీ ఆర్ ఎస్వీ మండల అధ్యక్షుడు ఎండి నవాజ్ అన్నారు బుధవారం ముస్తాబాద్ మండల కేంద్రం లో ప్రభుత్వ పాఠశాల ల లో ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం లో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందచేయడం లేదని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మెనూ పాటించకుండా ఇష్టఅనుసరంగా వంటలు చేస్తున్నారు అని విద్యార్థుల ఫిర్యాదు మేరకు బీ ఆర్ ఎస్వీ మండల శాఖ జడ్పీహెచ్ ఎస్ ముస్తాబాద్ పాఠశాల ను సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు...ఈ సమస్య ని 15 రోజుల లోపు పరిష్కరించాక పోతే మండల లో అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి భారీ ఎత్తున ధర్నా చేస్తాం అని హెచ్చరించారు .అనంతరం..మండల విద్యాధికారి కార్యాలయం లో వినతి పత్రం అందచేసారు..ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్వీ మండల అధ్యక్షులు ఎండి నవాజ్ ,యువజన విభాగం నాయకులు చెవుల స్వామి, విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షులు చిలువేరీ ప్రశాంత్ ,ఉపాధ్యక్షులు ముక్క గుణశేఖర్ ,బీ ఆర్ ఎస్వీ నాయకుకు అభి,సునీల్,వంశీ,శివాజీ,అజయ్ పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత

**- 278 క్వింటాల పిడిఎస్ బియ్యం స్వాధీనం**



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్):** ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తుండగా విజిలెన్స్, సివిల్ సప్లై, పోలీస్ అధికారులు పట్టుకున్నారు. అధికారుల కథనం మేరకు భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ నుంచి మహారాష్ట్రకు 278 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా రవాణా జరుగుతోందన్న సమాచారాన్ని అందుకున్న అధికారులు విజిలెన్స్ అండ్ సివిల్ సప్లై అధికారులు, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ నేతృత్వంలో సిబ్బందితో, ముల్కనూర్ లో కాపు కాశారు. తెల్లవారు జామున 2:00 గంటల సమయంలో బియ్యం లోడుతో వస్తున్న లారీని అడ్డుకున్నారు. అందులో తనిఖీ చేయగా 278 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. అధికారులు లారీ డ్రైవర్ ను విచారించగా సుంచు నాగరాజు, మాడిశెట్టి భాస్కర్, తుకారాం మాదువి, కొట్టెల రాజ్ కుమార్ లపై కేసు నమోదు చేశారు. లారీలోని రేషన్ బియ్యాన్ని ముల్కనూర్ లోని వాసవి ట్రేడర్స్ లో భద్రపరిచారు. పట్టుబడిన బియ్యం విలువ రూ.10 లక్షలు ఉంటుందని అధికారులు వెల్లడించారు. అనంతరం లారీని ముల్కనూర్ పోలీసులకు అప్పగించారు.

## పిల్లల మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్ :** రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని ఎండియన్ బ్రిక్ ఇండస్ట్రీలో రామగిరి పోలీసుల ఆధ్వర్యంలో పిల్లలు మహిళల భద్రతపై,షీ టీమ్స్, సైబర్ నేరాలు మానవ అక్రమ రవాణా పై రామగిరి పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్,మహిళల భద్రత రక్షణ,మానవ అక్రమ రవాణా,లింగ వివక్షత గురించి,100 డైల్ గురించి, సోషల్ మీడియా,ఓటిపి ఫ్రాడ్స్,సైబర్ నేరాలు,టోల్ ఫ్రీ నెంబర్ 1930,సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాలు, విద్యార్థులు చెడువ్యసనాల బారినపడకుండా ఉండడం వంటి అంశాలపై ఆట, పాటల ద్వారా అవగాహన కల్పించారు.

## మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ ఆదివాసీలకే కేటాయించాలి

**-బాడిశ మహేష్.. మొగిలిపల్లి నరసింహారావు...**



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, (అక్షరం న్యూస్ ):** మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం టికెట్ బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా ఆదివాసి గిరిజన తెగకు చెందిన వారికే కేటాయించాలని తెలంగాణ ఆదివాసి సర్పంచుల ఫోరం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాడిశ మహేష్ పినపాక సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు మొగిలిపల్లి నరసింహారావు సోషల్ మీడియా లో తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ లో ములుగు భద్రాచలం పినపాక ఇల్లందు సెగ్మెంట్లలో ఆదివాసీలే ఎక్కువగా ఉన్నందున మహబూబాబాద్ నియోజకవర్గ పార్లమెంటులో గెలిచే అవకాశాలు సులభంగా ఉంటుందని దీనికి బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ అధిష్టానం పరిగణంలోకి తీసుకోవాలని కోరుతున్నామని రాజకీయ అనుభవం ఉన్న ఆదివాసి గిరిజన నాయకులకు టికెట్ కేటాయించినట్లయితే పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఆదివాసుల మాజీ సర్పంచులు కమిటీ సమావేశంలో తెలియపరచడం జరిగినది.

## ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మ్యాచ్ (ఎఎఆర్ఎం) జాతీయ కమిటీ సభ్యునిగా భూక్యా వీరభద్రం ఎన్నిక...



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 7( అక్షరంన్యూస్):** ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మ్యాచ్ (ఎఎఆర్ఎం) జాతీయ సమావేశాలు ఫిబ్రవరి 6, 7 తేదీల్లో న్యూఢిల్లీలోని ఏకే భవన్ నందు జరిగాయి. ఈ సమావేశాలలో తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉద్యమ నేత భూక్యా వీరభద్రంను కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారని జాతీయ చైర్మన్, త్రిపుర మాజీ గిరిజన శాఖ మంత్రి జితేందర్ చౌదరి, జాతీయ కన్వీనర్, మాజీ యంపీ పునీన్ బీహారీ బస్కిలు ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ కమిటీకి నూతనంగా ఎన్నికైన భూక్యా వీరభద్రంను జాతీయ కమిటీ సభ్యులు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూడవత్ ధర్మా నాయక్, రామావత్ శ్రీరాం నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర అర్చకుల సమస్యల పరిష్కరించాలని దేవాదాయ శాఖమంత్రికి వినతి



**జ్యోతి నగర్ ఫిబ్రవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర దీప దూప నైవేద్య అర్చక సంఘం అధ్వర్యంలో తెలంగాణ దేవా దాయ ధర్మ దాయా శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ, రోడ్ల భవన శాఖ మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించామని రామగుండం తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రామగుండం అధ్యక్షులు రుద్రభట్ల సత్యనారాయణ తెలిపారు. ఇదే విషయమై ఎండోమెంట్ కమిషనర్ అనిల్ ని కలిసి అర్చకుల సమస్యల గురించి మాట్లాడడం జరిగిందనీ వారు సానుకూలంగా స్పందించినారనీ ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు నిట్టురీ సతీష్ శర్మ , రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు పెన్నా మోహన్ శర్మ, బ్రాహ్మణ వెల్ఫేర్ సభ్యులు జక్కపురం నారాయణస్వామి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నవీన్, గౌరవ అధ్యక్షులు కాండురి దామోదర ఆచార్యులు, జిల్లా ఉపధ్యక్షుడు ఏటూరి శ్రవణ్ కుమార్ ఆచార్యులు, రామ గుండం అధ్యక్షులు రుద్రబాట్ల సత్యనారాయణ, మరియు వివిధ జిల్ల ల అధ్యక్షులు, అర్చకులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో కంప్యూటర్ విద్యా బోధన



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ఆదర్శ పాఠశాలలో కంప్యూటర్ విద్య బోధన ప్రారంభించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ బండి కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పాఠశాలలో కంప్యూటర్ విద్య బోధన కోసం సుమారు 10 కంప్యూటర్లు విద్యాశాఖ పంపించినట్లు తెలిపారు. సుమారు రూ .3 లక్షల 50 వేల విలువగల ఈ కంప్యూటర్లకు ప్రత్యేక ల్యాబ్ ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలలోని 6 నుండి 9 తరగతుల విద్యార్థులకు కంప్యూటర్ విద్యాబోధన ప్రత్యేక తరగతులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహన ఎంతో అవసరమని పేర్కొన్నారు. త్వరలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించనున్నట్లు చెప్పారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎంపీపీ దొడ్డ. శ్రీనివాసరావు...



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల పరిధిలోని మల్సూర్ తండా గ్రామానికి చెందిన వెంకటేష్ – మంగమ్మ ల కుమారుడు జాన్ వెస్లీ అన్న ప్రసన్న వేడుక కార్యక్రమం కి ఎంపీపీ దొడ్డ. శ్రీనివాసరావు హాజరై బాబు ని ఆశీర్వాదించారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మంచిగా చదువుకొని ఉన్నతమైన స్థాయి కి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమం లో వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి. భద్ర రాజు,బి. ఆర్. యస్ మండల అధ్యక్షులు రెడ్డం. వీరమోహన్ రెడ్డి,రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర. వెంకట్ లాల్,ఎంపీటీసీ బానోత్ మోహన్,మాజీ సర్పంచ్ లింగా, మాజీ ఉపసర్పంచ్ బిక్ష , వార్డు మెంబెర్ తేల్లూరి. రఘు, బి. ఆర్. యస్ నాయకులు కంపెల్లి. వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ సందర్శించిన సంక్షేమ శాఖ అధికారి



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా మధ్యాహ్న భోజన వసతుల గురించి స్పెషల్ ఆఫీసర్ గా నియామకమైన మేరాజ్ మహమ్మద్ డిఎండబ్ల్యూ నేడు పెద్దపల్లిలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ పెద్దపల్లి సందర్శించి విద్యార్థుల చదువు విద్యార్థుల హాజరు పట్ల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మికి అడిగి తెలుసుకొని పదవ తరగతిలో 100% రిజల్ట్ వచ్చే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించినారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి మరియు భోజన వసతుల వంటగది స్టోర్ రూమ్ స్టాక్ రూమ్ అన్ని రకాల రిజిస్టర్ రికార్డులను పరిశీలించి స్కూల్ ఆవరణలో పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు వేడి రుచికరమైన ఆహారం అందించాలని వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రిన్సిపాల్ మరియు సంబంధిత ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి మహమ్మద్ మిరాజ్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి తో పాటు సంబంధిత ఉపాధ్యాయులు మరియు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది సయ్యద్ అఖిల్ పాల్గొన్నారు

## అనురాగ్ ఉండడం.... మీ అదృష్టం



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి–06(అక్షరం న్యూస్):** జిల్లాలో విద్యా, వైద్య రంగాల బలోపేతానికి కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక చొరవ తీసుకోవడంతో పాటు చిత్తశుద్ధితో పని చేస్తారు. చిరుధాన్యాల ప్రాధాన్యతను తెలియజేసేందుకు మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్ లను ఏర్పాటు చేస్తూ గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు చిన్నారులకు పోషకాలతో కూడిన రాగి లడ్డు లను అందజేస్తున్నారు. ఫలితంగా వారిలో పోషకాహార లోపాలతో వచ్చే ఆరోగ్య సమస్యలను దూరం చేసేందుకు కృషి చేస్తున్నారు. కలెక్టర్ గా అనురాగ్ ఉండడం.... మీ అదృష్టం. జిల్లాలో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు తీసుకుంటున్న ప్రత్యేక చొరవకు కలెక్టర్ ,అదనపు కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి, అంగన్వాడి సిబ్బందికి నా ప్రత్యేక అభినందనలు అని కార్యదర్శి తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం తహశీల్దార్, ఎంపీడీఓ మండల వైద్య అధికారిణి తదితరులు పాల్గొన్నారు

# ప్రజల్లో నమ్మకం వచ్చేలా వైద్యాధికారులు కృషి చేయాలి..









- అర్ధరాత్రి వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందాలి..
- తీర్థాల, గుదిమళ్ల పల్లె దవాఖాన భవనాల ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి..
- ఆరెకోడు తండా లో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం..

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్) ఖమ్మం రూరల్ :** అర్ధరాత్రి వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందుతుందనే నమ్మకం ప్రజల్లో రావాలని ఆ దిశగా ప్రభుత్వ వైద్యాధికారులు కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. రూ. 20 లక్షల వ్యయంతో తీర్థాల గ్రామంలో నిర్మించిన పల్లె దవాఖాన, రూ. 20 లక్షల వ్యయంతో ఆరెకోడు తండా గ్రామంలో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనం, రూ. 20 లక్షల వ్యయంతో గుదిమళ్ళ గ్రామ పంచాయతీలో నిర్మించిన పల్లె దవాఖాన నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వైద్యాధికారులు, సిబ్బంది స్థానికంగా ఉండాలని, కావాల్సిన వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు. ప్రజలను కాపాడుకునే బాధ్యత ఉందని ఆయన అన్నారు. అభయహస్తం కింద 6 గ్యారంటీలు వంద రోజుల్లో ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ క్రింద వైద్య ఖర్చు రూ. 10 లక్షలకు పరిమితి పెంపు అమలు చేశామన్నారు. త్వరలో మరో 2 కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు, హామీ మేరకు మిగతా కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా 6 గ్యారంటీలను లబ్ధిదారుల గుమ్మానికి పంపించే బాధ్యత చేపడతామన్నారు. ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, మహిళలకు రూ. 2,500 పెన్షన్, రూ. 500 లకు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చామని... ఇచ్చిన తెలంగాణను కాపాడుకుంటామని మంత్రి అన్నారు.

అనంతరం మంత్రి పెద్ద వెంకటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించారు. పాఠశాల విద్యార్థినులు స్వాగత నృత్య గేయంతో మంత్రికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రి, పాఠశాల కాంపౌండ్ ను త్వరలో నిర్మిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే, పిల్లల తల్లిదండ్రులకు పూర్తి విశ్వాసం కలిగేలా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. మన పిల్లలకు ఎలా చదివించాలని తపన పడతామో... అలాగే పాఠశాల విద్యార్థులను చదివించాలన్నారు. త్రాగునీటి సరఫరాకు నియోజకవర్గం మొత్తంగా ఒకే కార్యాచరణ చేసి, సురక్షితమైన త్రాగునీరు అందించుటకు ఏర్పాట్లు చేస్తామన్నారు.



ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఇన్ చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు నాయక్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, పీఆర్ ఇఇ పాండురంగ విఠల్, మిషన్ భగీరథ ఈఈలు పుష్పలత, వాణిశ్రీ, ఖమ్మం రూరల్ ఎంపిపి బెల్లం ఉమ, తహసీల్దార్ రామకృష్ణ, మండల విద్యాధికారి శ్యా%శీ%సన్, ఎంపిడివో రవీందర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లంలో ఆరబోసిన మిర్చి చోరీ...





- రూ.1.50 లక్షల విలువైన మిర్చిని దొంగలించిన దుండగులు...

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మండలంలోని విప్పలమడక గ్రామంలో అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు 7 క్వింటాళ్ల మిర్చిని చోరీ చేశారు.విప్పలమడక గ్రామానికి చెందిన రైతు చెరుకూరి కృష్ణారావు తనకున్న నాలుగు ఎకరాల మెట్ట పొలంలో మిర్చి పంటను సాగు చేస్తున్నాడు.గత కొద్ది రోజులుగా మిర్చి కాయలను కూలీలతో రైతు కృష్ణారావు కోపిస్తున్నారు.అయితే అర్ధరాత్రి సమయం లో పొలంలో ఏర్పాటు చేసుకున్న కల్లంలో మిర్చిని కుప్పగా పోసి పట్టాకప్పారు.ఆ కుప్ప లోని సుమారు 7 క్వింటాలు మిర్చిని గుర్తుతెలియని దుండగులు అర్ధరాత్రి అపహరించారు.ఉదయం పొలం కు వెళ్లిన రైతు మిర్చి చోరీ జరిగిన విషయాన్ని గుర్తించారు వైరా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు సుమారు రూ. 1.50.లక్షల విలువైన మిర్చి చోరీకి గురైందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# డోర్నకల్ - మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చాల్సిందే..

- ప్రజాభిమతమే నా అభిమతం...
- ప్రజలకు నష్టం జరిగితే సహించను..
- ఇప్పటికే విలువైన భూములు కోల్పోయారు..
- డోర్నకల్ - మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్మెంట్ పున:పరిశీలన చేయండి..
- లోక్ సభలో డోర్నకల్ - మిర్యాలగూడ రైల్వే లైన్ పై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎంపీ నామ నాగేశ్వరరావు




**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్ ) :** ప్రజలకు, రైతులకు ఎంతో ఇబ్బంది కరంగా, నష్టదాయ కంగా పరిణమించిన ప్రతి పాదిత డోర్నకల్– మిర్యాల గూడ రైల్వే లైన్ అలైన్మెంట్ పున:పరిశీలన చేయాల్సిందేన ని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వర రావు లోక్ సభ సాక్షిగా అనేక రూపాల్లో కేంద్ర ప్రభుత్వం పై పెద్ద ఎత్తున వత్తిడి తీసుకొస్తు న్నారు. ఈ నేపథ్యంలో ఈ విషయమై బుధవారం కూడా లోక్ సభలో బలంగా ప్రస్తా వించి, కేంద్రంపై మరింత వత్తిడి పెంచారు. దక్షి ణ మధ్య రైల్వేలో కొత్తగా ప్రతిపాదించ బడిన డోర్నకల్– మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్మెంట్ పురోగతి ఎంత వరకు వచ్చిందని, ఈ విష యమై తాను ప్రతిపాదించి న అంశాలను పరిగణలోకి తీసుకున్నారా అని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను ప్రశ్నించారు.సారవంతమైన వ్యవసాయ భూములను కాపాడుకునేందుకు అనేక గ్రామాల రైతులు అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తున్నా రని మరోసారి గుర్తు చేశారు. అలైన్మెంట్ను మార్చడానికి తీసుకున్న చర్యలేమిటని కేంద్రాన్ని అడిగారు.ప్రతిపాదిత మార్గంలో ఎంతో విలువైన భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, పేదల ఇండ్లు ఉన్నాయి కనుక అలైన్మెంట్ మార్చాలని ఎంపీ రైల్వే మంత్రిని కోరారు.ఈ విషయమై ప్రస్తుత లైన్ను ఉద్దేశించిన ప్రయోజనం కోసం ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? అని నిలదీశారు. ప్రజల అభిమతమే తన అభిమత మని, వారికి నష్టం కలిగే దేనిని సహించనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అలైన్మెంట్ మార్చాల్సిందేనని నామ కేంద్రానికి తేల్చి చెప్పి, పట్టుబ డుతున్నారు. ఇప్పటికే జాతీయ రహదారులు, నాగార్జున సాగర్, ఇతర వాటి వల్ల రైతులు తమ విలువైన భూములను కోల్పోయి, నష్టపోయారని, మళ్లీ ఇప్పుడు కూడా ఉన్న కాస్త భూములను కోల్పోవడానికి సిద్దంగా లేరని నామ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు.

**ఏదైనా డీపీఆర్ తర్వాతేనంటా..**

ఈ విషయమై రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వివరణ ఇస్తూ డోర్నకల్– మిర్యాలగూడ (97 కి.మీ) మధ్య కొత్త రైలు మార్గం కోసం సర్వే మంజూరు చేయబడిందని, వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్) తయారీ కోసం సర్వే పనులు చేపట్టబడ్డాయని తెలిపారు. రైల్వే ప్రాజెక్టుల అమరిక, కార్యాచరణ వాణిజ్య అవసరాలు, సాంకేతిక–ఆర్థిక సాధ్యత, సామాజిక–ఆర్థిక తదితర అంశాలు పరిగణలోకి తీసుకుని, వాటి ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి చెప్పారు. వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సిద్ధమైన తర్వాత తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.

